f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
10-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 216
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, గురువారం, తిథి : దశమి ఉ.04.11 వరకు, నక్షత్రం: రోహిణి, తె :02.29 వరకు, వర్జ్యం: ఉ.10.05-11.49 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.14-11.05 వరకు, రాహుకాలం: మ.01.56-03.31 వరకు


## కేరళ ఇకపై కేరళం..



### అసెంబ్లీలో తీర్మానం

**తిరువనంతపురం, ఆగస్టు 9 :** కేరళ రాష్ట్ర పేరును 'కేరళం'గా అధికారికంగా మార్చాలని కేంద్రాన్ని కోరుతూ బుధవారం కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో కేరళ పేరు మార్పు ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనను అసెంబ్లీలోని ఏ పార్టీ వ్యతిరేకించలేదు. దానికి తోడు సవరణను కూడా ఎవరూ సూచించలేదు. దీంతో కేరళ రాష్ట్ర పేరు మార్పు ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష యూడీఎఫ్ కూడా ఇందుకు మద్దతు తెలపడంతో ఈ బిల్లును కేంద్రానికి పంపనున్నారు.



## అసెంబ్లీలో కొత్త రూల్స్..

పేపర్లు చింపరాదు, ఫోన్లు తీసుకురాకూడదు

ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీలో కొత్త రూల్స్ అమలు

సభ్యులు లాబీలో పొగతాగరాదు

బిగ్గరగా మాట్లాడటం లేదా నవ్వడం చేయకూడదు

అసెంబ్లీ సమావేశాలను 14 రోజుల నుంచి ఏడు రోజులకు తగ్గింపు

2

## పేదలకు పెళ్లిళ్లు భారం కావద్దు

చదువులను ప్రోత్సహించేలా వైయస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా



అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థికసాయం

ఆడపిల్లల చదువులకు ప్రోత్సాహం కలిగించేలా పథకం

ప్రతి అడుగులోనూ మానవత్వమే ప్రదర్శించాం..

ఏ ఒక్కరూ మిస్ కాకుండా కల్యాణమస్తు, షాదీతోఫాను అందిస్తున్నాం

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

వధువుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో వైయస్ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా డబ్బులు జమ



**అమరావతి, ఆగస్టు 9 (మనం న్యూస్):** వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా. ఏప్రిల్ జూన్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ.141.60 కోట్ల ఆర్థికసాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో సీఎం వైయస్.జగన్ జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఆడపిల్లల చదువులను ప్రోత్సహిస్తూ.. దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి ఇక్కడ నుంచే శ్రీకారం చుడుతున్నామన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా అనే ఈ రెండు ..మిగతా 2లో



## మణిపూర్ మంటలకు ఆజ్యం పోయొద్దు

అవిశ్వాసం పెట్టడానికి సరైన అంశమే లేదు

భ్రమను సృష్టించేందుకే అవిశ్వాస తీర్మానం

ప్రధానిగా మోడీ దేశాన్ని అత్యున్నత శిఖరాలకు చేర్చారు

ఆనువంశక పాలన, లంచాల సంస్కృతికి చరమగీతం

అధికారం కోసం యూపీఏ పాకులాడితే.. సిద్ధాంతం కోసం పోరాడం

అవిశ్వాసంపై పార్లమెంట్‌లో అమిత్‌షా ప్రసంగం

**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :** మణిపూర్ అంశాన్ని రాజకీయం చేయడం తగదని కేంద్రహోంమంత్రి అమిత్ షా అన్నారు. అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతున్నాయన్నారు. ఈ సమయంలో ఆజ్యం పోయడం సరికాదన్నారు. అక్కడ పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. లోక్‌సభలో విపక్షాలు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఆయన సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఒక్క సరైన అంశం కూడా లేదని ఇంతవరకూ జరిగిన చర్చతో రుజువైందన్నారు. ప్రధానిపై, కానీ ప్రభుత్వంపై కానీ అసలు అవిశ్వాసమన్నదే లేదని, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ఒక భ్రమను సృష్టించేందుకే అవిశ్వాస తీర్మానం తెచ్చారని విపక్షాలను విమర్శించారు. దేశ ప్రజలు, పార్లమెంటుకు నరేంద్ర మోదీపై పరిపూర్ణ ..మిగతా 2లో



## అవిశ్వాసంపై రెండోరోజూ వాడీవేడి చర్చ

మణిపూర్‌ను దేశంలో భాగంగా చూడడం లేదు

భారతమాతను హత్యచేశారు : రాహుల్

రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపిల ఆగ్రహం

రాహుల్ తీరును తూర్పారా బట్టిన మంత్రి స్మృతి

ఆశాన్య రాష్ట్రాలను అవమానిస్తున్నారన్న కిరణ్ రిజు

ప్రసంగం ముగించి సభను వీడిన రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండోరోజు బుధవారం చర్చలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. మణిపూర్‌లో మహిళలను హత్య చేయడమంటే భారతమాతను హత్య చేయడమేనని, మణిపూర్‌ను రెండు వర్గాలుగా విభజించారని ఆయన చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్‌ను దేశంలో భాగంగా గుర్తించడం లేదని, మోడీ అక్కడ పర్యటించలేదని, ఆయనో రావణాసురుడు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాహుల్ చేయాల్సిన విమర్శలు చేసి, సభనుంచి నిష్క్రమించారు. ఈ క్రమంలో రాహుల్ తీరుపైనా, ఇండియా కూటమిపైనా స్మృతి ఇరానీ ఘాటు వ్ఆయయఖ్యలు చేశారు. అంతకుముందు అవిశ్వాస తీర్మానంపై రాహుల్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, స్పీకర్ సార్, లోక్‌సభలో నన్ను పునర్నియమించి నందుకు ధన్యవాదాలు. గతంలో నేను మాట్లాడినపుడు, నేను అదానీ మీద, మీ ..మిగతా 2లో

## విద్యుత్ ఉద్యోగులతో ఫలించిన చర్చలు

సమ్మె ఆలోచన విరమించిన విద్యుత్ ఉద్యోగులు

మంత్రులతో సీఎం జగన్ సమీక్ష

విద్యుత్ ఉద్యోగుల సమ్మె నోటీసులు

ప్రభుత్వం దృష్టికి 12 సమస్యలు

8శాతం ఫిట్‌మెంట్‌కు అంగీకారం

విద్యుత్ జేఏసీ ఛైర్మన్

విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే ఆస్కారం లేదు

సమస్యలపై సబ్‌కమిటీ చర్చిస్తుంది: మంత్రి పెద్దిరెడ్డి



**అమరావతి, ఆగస్టు 9 (మనం న్యూస్):** విద్యుత్ ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. పీఆర్సీపై ఉభయుల మధ్య ఎట్టకేలకు అంగీకారం కుదిరింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. విద్యుత్ జేఏసీ 15 శాతం ఫిట్‌మెంట్ కోరితే రాష్ట్ర ప్రభుత్వం 8శాతం ఇచ్చేందుకు అంగీకరించింది. దీనికి విద్యుత్ ఉద్యోగుల జేఏసీ కూడా అంగీకరించడంతో.. ఈ ఒప్పందంపై యాజమాన్యంతో పాటు ఉద్యోగ సంఘాల నేతలు సంతకాలు చేశారు. సమ్మె నోటీసును ఉపసంహరిం చుకుంటున్నట్టు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. మాస్టర్ స్కేల్ రూ.2.60 లక్షలు ఇచ్చేందుకు సబ్‌కమిటీ ఆమోదం తెలిపినట్లు జేఏసీ నేతలు తెలిపారు. అనామలీస్ ఉంటే సరిచేసి ..మిగతా 2లో

## ఎవరి కళ్లలో ఆనందం కోసం అర్చకుడి యజ్ఞోపవీతం తెంచారు?

అర్చకుడిపై దాడి అహంభావానికి పరాకాష్ట

భీమవరంలో అర్చకునిపై వైసీపీ దాడి దారుణం

ఈశ్వరుని సన్నిధిలో దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి : పవన్



**అమరావతి, ఆగస్టు 9 (మనం న్యూస్):** భీమవరంలోని సోమేశ్వరస్వామి దేవాలయ అర్చకుడు నాగేంద్ర పవ్ప వైసీపీ నేత, ఆలయ బోర్డు ఛైర్మన్ భర్త యుగంధర్ దాడిని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఖండించారు. అర్చకుడిపై దాడికి తెగబడి యజ్ఞోపవీతాన్ని తెంచేయడం పాలకవర్గ అహంభావం, దార్షీకానికి ప్రతీక అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని సనాతన హిందూ ధర్మంపై జరిగిన దాడిగా భావించి అందరూ ఖండించాలని పవన్ కోరారు. ఈ మేరకు పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'వైదిక ఆచారాల్లో యజ్ఞోపవీతాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తాం. వేదాలు చదివి భగవంతుని సేవలో ఉండే అర్చకులపై దాడి చేయడం.. వారిని ఇబ్బంది పెట్టడం రాక్షసత్వమే. ప్రశాంతంగా, పవిత్రంగా ఉండాల్సిన ఆలయ ప్రాంగణాల్లో అహంకారం, అధికార దర్పం చూపడం క్షమార్హం కాదు. అన్నవరంలో పురోహితులను వేలం వేయాలని అర్థంలేని నిర్ణయం తీసుకున్నారు. జనసేన తీవ్రంగా వ్య తిరేకించేసరికి వెనక్కి తగ్గారు. ఇప్పుడు పంచారామ క్షేత్రంలో అర్చకుడిపై దాడికి ..మిగతా 2లో

## తప్పుడు సాక్ష్యాలతో కేసులు పెట్టారు

నాపై హత్యాయత్నం చేసి..

తిరిగి నాపైనే హత్యాయత్నం కేసు

నన్ను చంపడానికి ఎవరు ప్లాన్ చేస్తున్నారో తేలాలి

ఇదెక్కడి దుర్మార్గమో నాకు అర్థం కావట్లేదు

మీడియా, ప్రజల సాక్షిగా నాపై దాడి : చంద్రబాబు



**విజయనగరం, ఆగస్టు 9 (మనం న్యూస్):** ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడతారా? అని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. అంగళ్లు ఘటనలో తనపై హత్యాయత్నం కేసు నమోదు సహా వివిధ అంశాలపై విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దీనికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. అంగళ్లులో ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను చంపడానికి ఎవరు ప్లాన్ చేస్తున్నారో ఈ విచారణలో తేలాలన్నారు.

**సైకో సీఎం ఆదేశాల ప్రకారమే..**

నాపై హత్యాయత్నం చేసి.. తిరిగి నాపైనే ..మిగతా 2లో



## పంచాయితీ నిధుల దుర్వినియోగం

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ఆగ్రహం

నేడు కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసలను

పార్టీ శ్రేణులకు అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు


**అమరావతి, ఆగస్టు 9 (మనం న్యూస్):** పంచాయితీ నిధుల మళ్లింపు వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. నేడు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు తలపెట్టాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పార్టీ శ్రేణలకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయితీల నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించటంపై ..మిగతా 2లో

## అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాల్సిందే

ఆ రాష్ట్ర ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

లోక్‌సభలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్టు 9 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని వైసిపి వ్యతిరేకించింది. ఈ చర్చలో పాల్గొన్న వైసీపీ లోక్ సభాపక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. మణిపూర్‌లో మహిళపై అత్యాచార ఘటనలు బాధాకరమని, ఆ రాష్ట్ర ప్రభుత్వం దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మణిపూర్ మహిళలను కాపాడాలన్నారు. మణిపూర్‌లో రెండు వర్గాల వారిని ..మిగతా 2లో

## లైఫ్‌లైన్ ప్రాజెక్టుకు లైఫే లేకుండా చేశారు



పాత ప్రాజెక్టుల విధ్వంసం తప్ప కొత్తగా ఒక్క ప్రాజెక్టునూ నిర్మించలేదు

నారా లోకేశ్ ట్వీట్

**అమరావతి, ఆగస్టు 9 (మనం న్యూస్):** బ్రిటిష్ పాలన కంటే ఘోరమైన పాలన ఏపీలో సాగుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ఆయన ట్వీట్ చేశారు. 'భారతదేశ ..మిగతా 2లో

### మంచిమాట

నేను అదృష్టాన్ని నమ్ముతాను. ఎందుకంటే నేనెంత కష్టపడితే అది నన్నంతగా వరిస్తుంది. అదృష్టం మన నుదుటన ఉండదు మన కృషితోనే ఉంటుంది.

శుభోదయం

# పేదలకు పెళ్లిళ్లు భారం కాకూడదు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు చదువులను మరింత ప్రోత్సహిస్తూ.. ఆడిపిల్లలు గొప్పగా చదివేటట్టు ప్రోత్సహిస్తూ.. ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే మంచి కార్యక్రమాలని అన్నారు. పేదరికంలో ఉన్న నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, నా దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసమే ఈ పథకం ప్రవేశ పెట్టామన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, అప్పులు పాలయ్యే పరిస్థితి లేకుండా, రాకుండా పెళ్లిళ్లు జరిగే పరిస్థితి రావాలని ఆ పిల్లలు బాగా చదివి ప్రతి ఒక్కరూ డిగ్రీవరకు వెళ్లే పరిస్థితి రావాలన్న తలంపుతో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. 18,883 జంటలకు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించి పెళ్లిళ్లు అయిన వారితో పాటు 2023 జనవరి నుంచి మార్చి వరకు వివాహాలు అయి వారిలో కూడా ఏ కారణంగానైనా సర్టిఫికెట్ సకాలంలో సమర్పించలేకపోవడం, అధికారులు తనిఖీకు వచ్చినప్పుడు ఆ సమయంలో లేకపోవడం వంటి రకరకాల కారణాలతో.. ఆ పీరియడ్‌లో రానివారుంటే, అలా మిగిలిపోయిన వారిని కూడా ఇందులో కలిపి ఇవాళ ఈ సహాయం చేస్తున్నాం. మొత్తంగా 18,883 జంటలకు సంబంధించి ఈ రోజు రూ.141 కోట్ల ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. గతేడాది అక్టోబరు నుంచి ఈ యేడాది మార్చి వరకు రెండు విడతల్లో ఈ పథకాన్ని అమలు చేసాం. ఈ మూడు విడతల్లో రూ.267 కోట్లు.. పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేశాం. ఈ కార్యక్రమంలో ఇప్పటికే 35,551 జంటలకు మేలు జరుగుతుంది. ప్రతి ఏడాది మూడునెలలకొకమారు చొప్పున నాలుగు విడతల్లో కళ్యాణమస్తు కార్యక్రమం జరుగుతుంది. 86శాతం మంది డిగ్రీ అమ్మాయిలే.. ఇవాళ ఇచ్చే 18,883మంది పిల్లలకు సంబంధించిన విషయాలను గమనిస్తే.. కొన్ని మనసుకు సంతోషాన్నిచ్చే విషయాలు కనిపిస్తాయి. ఇందులో 18 నుంచి 21 సంవత్సరాల వయస్సులో ఉన్న అమ్మాయిల వివరాల లెక్క చూస్తే.. 8,524 మంది చెల్లెమ్మలు ఉన్నారు. ఇందులో అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వీటన్నింటి వల్లా లబ్ది పొంది డిగ్రీ కూడా చదివిన, చదువుతున్న వారు 7,344 మంది ఉన్నారు. అంటే 8,524 మంది చెల్లెమ్మల్లో డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులును 86 శాతం మంది చదువుతున్నారు. పదోతరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మఒడి, ఆ తర్వాత డిగ్రీలో విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మేలు పొందారు. అంటే పెళ్లిళ్లు చేసుకోవాలన్న ఆలోచన పక్కనపెట్టి, చదువు మీద ధ్యాసపెట్టి డిగ్రీలు పూర్తి చేసుకుని, చదువులు పూర్తి చేసుకుని పెళ్లిళ్లు చేసుకుంటున్నారు 86 శాతం మంది ఉన్నారు. నిజంగా మనం అనుకున్న లక్ష్యం, ఏం సాధించాలని మనం తాపత్రయపడ్డామో అది ఈ లెక్కలు చూసినప్పుడు మనకు అర్థం అవుతుందని జగన్ అన్నారు. మనం పెడుతున్న ఈ నమ్మకం వల్ల.. పేద సామాజిక వర్గాల్లో పిల్లలు గొప్పగా చదివే పరిస్థితి రావాలి. ప్రతి ఒక్కరికీ కనీసం డిగ్రీవరకు చదివి.. ఆ సర్టిఫికేట్ చేతిలో ఉండే పరిస్థితి రావాలన్నారు. పేదరికం నుంచి బయటకు రావాలంటే చదువు అనే బ్రహ్మం ఉండాలని ఆరాటపడుతున్న ప్రభుత్వం మనది. గతంలో కేవలం ఎన్నికలే లక్ష్యంగా పథకాలు తెచ్చారు. రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తూ.. కానీ ఈ రోజు అలా చేయకుండా.. పదోతరగతి పాస్ అయి ఉండాలన్న నిబంధనను తీసుకొస్తున్నాం. పదోతరగతి పాస్ అయ్యేలా తల్లిదండ్రులు ప్రోత్సహించేటట్టు అడుగులు వేస్తున్నామన్నారు. నా చెల్లెమ్మలకు 18, తమ్ముళ్లకు 21 సంవత్సరాల వయసు ఉండాలనే నిబంధన తీసుకొచ్చాం. దీనివల్ల చెల్లెమ్మలు పదోతరగతి వరకు కచ్చితంగా చదువుతారు. అమ్మఒడి అనే పథకం అందుబాటులో ఉంది కాబట్టి.. చదువు కొనసాగిస్తూ ఇంటర్ మీడియట్‌కు వెళ్తారు. తద్వారా ఇంటర్‌లో కూడా అమ్మఒడి డబ్బులు వస్తాయన్నది ఒక ప్రోత్సాహం కాగా.. ఇంటర్ పూర్తి చేస్తారన్నది రెండో అంశం. దాని తర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ విద్యాదీవెన, వసతి దీవెన అనే రెండు పథకాలతోనూ డిగ్రీ, ఇంజనీరింగ్, డాక్టర్ వంటి పెద్ద పెద్ద చదువులన్నీ రూపాయి ఖర్చు లేకుండా.. పూర్తిగా ప్రభుత్వం భరిస్తూ తోడుగా నిలబడుతుంది.అంతే కాకుండా పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ.. ప్రతి పాప, పిల్లవాడికి కూడా డిగ్రీలో చేరితే చాలు.. వసతి దీవెన అనేపథకం ద్వారా రూ.20వేలు వాళ్ల బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చుల కోసం రెండు దఫాల్లో పిల్లల తల్లుల ఖాతాల్లో వేస్తున్నాం. ఒక్కో అమ్మాయి, పిల్లవాడి మీద వాళ్ల డిగ్రీలు పూర్తి చేసేందుకు సంవత్సరానికి మరో రూ.60వేలు ఒక్కొక్కరికి ఇచ్చినట్టవుతుంది. అప్పటికి ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండుతాయి. 21 ఏళ్ల తర్వాత పెళ్లిళ్లు చేసుకుంటే.. ఆ తర్వాత పెళ్లిళ్లు చేసినట్లయితే.. మైనార్టీలకు గతంలో రూ.50వేలు మాత్రమే ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించి, ఇవ్వకుండా ఎగరగొట్టిన పరిస్థితుల నుంచి ఇప్పుడు షాదీతోఫా కింద ఏకంగా రూ.1లక్ష ఇచ్చి పెళ్లికి తోడుగా నిలబడే కార్యక్రమం జరుగుతుంది. వికలాంగులకు గత ప్రభుత్వంలో రూ.1లక్ష ఇస్తామని ప్రకటించి ఎగ్గొట్టారు. ఇప్పుడు మనం వారికి ఏకంగా రూ.1.50 లక్షలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. భవన నిర్మాణకార్మికులు గత ప్రభుత్వంలో రూ.20వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే.. మనం ఈరోజు రూ.40వేలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ఎస్సీలకు గతంలో రూ.40 వేలు ప్రకటించి ఇవ్వకుండా వదిలేస్తే.. మన ప్రభుత్వంలో రూ.1లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ఎస్టీలకైతే గతంలో రూ.50వేలు ఇస్తామని ఎగ్గొడితే.. మన ప్రభుత్వంలో రూ.1లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం.ఇక బీసీలకైతే గతంలో రూ.30 వేలు ఇస్తామని ఎగ్గొడితే.. మనం ఏకంగా రూ.50వేలు ఇచ్చి వాళ్లను కూడా ప్రోత్సహించి నడిపించే కార్యక్రమం చేస్తున్నాం. కులాంతర వివాహాలకు అయితే ఇంకా ఎక్కువ ఇచ్చి మనసు పెట్టి ప్రోత్సాహిస్తున్నాం. పేద పిల్లలు అప్పులు పాలు కాకూడదని..ఇవన్నీ కూడా ప్రతి అడుగులోనూ మనసుపెట్టి ప్రతి పాప, పిల్లవాడు పేదరికం నుంచి బయటపడాలంటే కచ్చింగా చదువు ఒక్కటే మార్గమని.. ఆ చదువుకునేదానికి ఏ పేదవాడు అప్పులు పాలయ్యే పరిస్థితి రాకూడదని ప్రతి ఒక్కరినీ చదవించే కార్యక్రమం చేస్తున్నాం. ఇందులో భాగంగా ఏ ఒక్కరూ మిగిలిపోకూడదన్న తపన,



తాపత్రయంతో అడుగులు వేస్తున్నాం.ఒకవేళ పొరపాటున ఎవరైనా, ఎక్కడైనా మిగిలిపోతే.. వారిని కచ్చితంగా మరలా మూడు నెలలకిచ్చే కార్యక్రమంలో భాగంగా వాళ్ల దగ్గర నుంచి లోపాలను సరిదిద్ది.. తర్వాత దఫాలో వారిని యాడ్ చేయించే కార్యక్రమం చేస్తున్నాం.ఇందులో భాగాంగానే గతంలో మనం ఈ కార్యక్రమాన్ని ప్రకటించినప్పుడు..ప్రతి అడుగులోనూ మానవత్వంతో.. దూదేకుల, నూర్ భాషాలకు సంబంధించిన మైనార్టీ సోదరులకు రూ.50వేలు వస్తుందని చెపితే.. వాళ్లు కూడా మైనార్టీలే కదా అని.. దాన్ని కూడా సానుకూలంగా పరిగణలోకి తీసుకుని వాళ్లకు కూడా రూ.1లక్ష పెంచే కార్యక్రమం చేశాం. గతంలో రూ.1లక్ష రాని 227 జంటలకు అది కూడా ఇస్తున్నాం. ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న ప్రతి చెల్లెమ్మకూ, తమ్ముడుకూ, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. చివరిగా.. ఈ కార్యక్రమంలో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ప్రతి మండలంలో ఒక హైస్కూల్‌ను ప్రత్యేకంగా బాలికల జూనియర్ కాలేజీగా మార్పు చేసి తీసుకొచ్చాం. ప్రతి మండలంలోనూ రెండు జూనియర్ కాలేజీలు ఉండేటట్టుగా.. అడుగులు వేగంగా వేస్తున్నాం. ఇందులో ఒకటి కో ఎడ్యుకేషన్ కాలేజీ కాగా, మరొకటి ప్రత్యేక బాలికల జూనియర్ కళాశాల. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ఈ రకమైన ఏర్పాటు చేస్తున్నాం.అదే విధంగా మ్యారేజ్ సర్టిఫికేట్ కోసం కూడా ఎక్కడకో వెళ్లి చాలా కష్టపడాల్సిన పరిస్థితి నుంచి.. కేవలం గ్రామ సచివాలయంలో దరఖాస్తు పెడితే 30 రోజులలోగా వెరిఫికేషన్ చేసి అక్కడే మ్యారేజ్ సర్టిఫికేట్ ఇచ్చే గొప్ప మార్పు చేయగలిగాం. మీరు కూడా మరిన్ని మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్య నారాయణ, విద్యుత్, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మెరుగు నాగార్జున, మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి కె.వి ఉషశ్రీ చరణ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జి.జయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఏఎండి ఇంతియాజ్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ కె.విజయ ఇతర ఉన్నతాధి కారులు హాజరు.

## మణిపూర్ మంటలకు ఆజ్యం పోయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

విశ్వాసం ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కువ మంది ప్రజల అభిమానాన్ని చూరకొన్న ప్రభుత్వం మోదీ ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు. అత్యంత ప్రజాదరణ కలిగిన నేత మోదీ అని, దేశం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని, ఒక్క సెలవు కూడా తీసుకోకుండా రోజుకు 17 గంటలు పనిచేస్తున్నారని, ప్రజలు ఆయనను విశ్వసిస్తున్నారన్నారు. మోదీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని, ఆనువంశిక పాలన, లంచాల సంస్కృతికి చరమగీతం పాడిదని అమిత్‌షా అన్నారు. అధికారం కాపాడుకోవడం కోసం యూపీఏ పాకులాడితే, సిద్ధాంతాల పరిరక్షణ కోసం ఎన్డీయే పోరాడుతోందని చెప్పారు. ఇది కేవలం ప్రజల్ని డైవర్ట్ చేసేందుకు తీసుకొచ్చిన తీర్మానం అని అసహనం వ్యక్తం చేశారు. ఈ దేశ ప్రజలు పూర్తి మెజార్టీతో ఎన్‌డిఏను ఎన్నుకున్నారన్న ఆయన.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఇంత నమ్మకం సంపాదించుకున్న ప్రభుత్వం మరేదీ లేదని స్పష్టం చేశారు. భారతదేశ చరిత్రలో అత్యుత్తమ ప్రధానిగా మోదీ నిలిచిపోతారని వెల్లడించారు. దేశ ప్రజలకు బీజేపీపై నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో కాంగ్రెస్‌ని లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. క్విట్ ఇండియా నినాదంతో సెటైర్లు వేశారు. ఈ అవిశ్వాస తీర్మానం విపక్షాల అసలు రూపాన్ని బయట పెడుతుందని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలేవీ ఉచితాలు కావు అని స్పష్టం చేశారు. 'అవిశ్వాస తీర్మానంపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. విపక్షాలకు ఈ తీర్మానం ప్రవేశపెట్టే హక్కు ఉంది. కానీ ఈ నిర్ణయంతో విపక్షాల అసలు రూపమేంటో స్పష్టంగా అర్థమవుతుంది. ఈ 9 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 50 విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది. ఈ అవిశ్వాస తీర్మానంపై ప్రజలకు ఎలాంటి విశ్వాసం లేదు. నరేంద్ర మోదీ వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టారు. కేవలం అభివృద్ధి ఆధారంగానే రాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ తమ ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి గతంలో చాలా సార్లు కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. దేశ చరిత్రలోనే యూపీఏ అత్యంత అవినీతిమయమైన కూటమి. అందుకే ప్రధాని అవినీతికి, వారసత్వ రాజకీయాలకు క్విట్ ఇండియా నినాదంతో బదులు చెబుతున్నారని హోంమంత్రి అన్నారు. కాంగ్రెస్ గరీబీ హఠావో నినాదం కేవలం నినాదానికే పరిమితమైందన్న అమిత్‌షా.. పేదల సంక్షేమం కోసం ప్రధాని మోదీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని వెల్లడించారు. ఈ అవిశ్వాసం విపక్షాలకే తప్ప ప్రజలకు కాదని తేల్చి చెప్పారు. పేదలతో రాజకీయాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని విమర్శించిన అమిత్ షా రైతుల గురించీ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం రైతుల రుణ మాఫీపై కన్నా వాళ్లు రుణాలు తీసుకోకుండా చర్యలు తీసుకోవడంపైనే దృష్టి సారించిందని వివరించారు. విపక్షాలు జన్‌ధన్ యోజనను ఎందుకు విమర్శిస్తున్నాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓ మాట చెప్పారు. కేంద్రం నుంచి రూ.1 పంపితే.. పేదలకు కేవలం రూ.15 పైసలు మాత్రమే చేరుతున్నాయన్నారు. కానీ బుధవారం కేంద్రం నుంచి పంపే ప్రతిపైసా పేదలకు చేరుతోంది. యూపీఏ అధికారం కాపాడుకోడం కోసం పాకులాడితే.. ఎన్‌డీఏది సిద్ధాం కోసం పోరాడుతోందని అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. ఈ సభలో ఒక వ్యక్తి 13 సార్లు రాజకీయ కెరీర్ ప్రారంభించి, 13 సార్లు విఫలమయ్యారని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. ఇందులో ఒక సందర్భం తాను చూశానని, ఆ వ్యక్తి బుందేల్‌ఖండ్‌కు చెందిన కవిత అనే పేద మహిళను కలుసుకున్నారని, అయితే ఆమెకు చేసిందేమీ లేదని, మోదీ ప్రభుత్వమే ఆమెకు ఇల్లు, రేషన్, విద్యుత్ సౌకర్యం కల్పించిందని చెప్పారు. తాము కశ్మీర్ యువత గురించి మాట్లాడుతామే కానీ, జమాతే, పాకిస్థాన్ గురించి మాట్లాడమని అన్నారు. ఒక దశలో అమిత్‌షా ప్రసంగానికి విపక్షాలు అడ్డుపడటంతో ఆయన ఘాటుగా స్పందించారు. మీ పార్టీ మిమ్మల్ని ఎలాగూ మాట్లాడనీయదు, నా ప్రసంగాన్ని మీరెందుకు అడ్డుకుంటారు. కూర్చోండన్నారు. దీంతో అధికార పార్టీ సభ్యుల బల్లలు చరుస్తూ నవ్వులు చిందించారు. నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని అవుతారు.. 2027 నాటికి భారత్ ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది.. ప్రతిపక్షాలవి లేనిపోని ఆరోపణలే.. అంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చలో భాగంగా అమిత్‌షా రెండోరోజు లోకసభలో ప్రసంగించారు. 9 ఏళ్లలో ప్రధాని మోడీ దేశ ఆర్థిక వ్యవస్థను 9 స్థానం నుంచి 5వ స్థానంలోకి తీసుకువచ్చారంటూ అమిత్ షా పేర్కొన్నారు

## లైఫ్‌లైన్ ప్రాజెక్టుకు లైఫే లేకుండా చేశారు

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్య సమర నినాదం క్విట్ ఇండియా. 1942 ఇదే రోజున క్విట్ ఇండియా అని నినదిస్తే బ్రిటిష్ వాళ్లు ప్రజలను జైళ్లలో పెట్టేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్రిటిష్ వాళ్లకు మించిన పాలన జరుగుతోంది. ఇప్పుడు మన జన నినాదం 'క్విట్ సైకో జగన్ - సేవ్ ఏపీ'' అని లోకేశ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రానికి లైఫ్‌లైన్ ప్రాజెక్ట్ అయిన పోలవరానికి సీఎం జగన్ లైఫ్ లేకుండా చేశారని లోకేశ్ విమర్శించారు. జగన్ పాలనలో పాత ప్రాజెక్టుల విధ్వంసం తప్ప కొత్తగా ఒక్క ప్రాజెక్టునూ నిర్మించలేదని ఆక్షేపించారు. వైసీపీ ప్రభుత్వం తీరుతో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని విమర్శించారు. నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రశ్నార్థకమైందని లోకేశ్ దుయ్యబట్టారు.

**సత్తెనపల్లిలో 'యువగళం' పాదయాత్ర**

మరోవైపు పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర కొనసాగుతోంది. మార్గంమధ్యలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణతో పాటు పలువురు ముఖ్యనేతలు లోకేశ్ వెంట నడుస్తున్నారు.

## అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

కూర్చోబెట్టి.. చర్చలు జరిపి పరిష్కరం చేయాలన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని.. శాంతిని పునరుద్ధరించకపోతే ప్రజాస్వామ్యనికి అర్థం ఉండదని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో అదనపు బలగాలు మోహరించాలని.. రెండు వర్గాలతో చర్చలు జరపాలని.. మణి పూర్ మయన్మార్‌తో బలహీనమైన సరిహద్దు కలిగి ఉందని.. బలహీనమైన సరిహద్దు దేశ భద్రతకి మంచిది కాదని మిథున్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవిశ్వాసానికి విలువ లేదని వైసీపీ భావిస్తోందన్నారు. అధికార ఎన్డీఏకు పూర్తి మె జారిటీ ఉందని, అవిశ్వాస తీర్మానం రెండు కూటముల మధ్య రాజకీయాలు చేసు కోవడానికి మాత్రమేనన్నారు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించాలని వైసీపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరు తోందని మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులతో ఫలించిన చర్చలు

(మొదటిపేజీ తరువాయి)

పేస్కేలు ఫిక్స్ చేయడానికి ఏపీజెన్‌కో ఎండీ నేతత్వంలో డిస్కంల సీఎండీలతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదిరింది. విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి జగన్‌తో చర్చించామని, విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్లే ఆస్కారం లేదని చర్చలకు ముందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపిన విషయం విదితమే.

విద్యుత్ ఉద్యోగులతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో విద్యుత్ ఉద్యోగులు తలపెట్టిన ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. పేరివిజన్ కమిషన్ (పీఆర్సీ)లో భాగంగా డిమాండ్ల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టి నేటి నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీఎస్పీఈజేఏసీ) నోటీసు ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏపీఎస్పీఈజేఏసీ ప్రతినిధులతో ప్రభుత్వం బుధవారం సచివాలయంలో చర్చలు జరిపింది. ఇది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వమని, అందరికీ మేలుచేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడి మంచి నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర ఇంధన, అటవీ పర్యావరణం, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. విద్యుత్ సంస్థలను కాపాడుకునేందుకు అటు యాజమాన్యం, ఇటు ఉద్యోగులు ఎంతోకొంత త్యాగం చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో మంత్రులు, అధికారులు ఉద్బోధించారు. యాజమాన్యం ప్రతిపాదనలను ఆమోదిస్తున్నట్లు జేఏసీ ప్రతినిధులు ప్రకటించారు. ఈమేరకు పీఆర్సీ ప్రతిపాదనలను ఆమోదిస్తూ ఏపీ ట్రాన్స్‌కో, ఏపీజెన్‌కో, ఏపీసీపీడీసీఎల్, ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ అధికారులు, జేఏసీ ప్రతినిధులు సంతకాలు చేశారు.

**ప్రభుత్వం దృష్టికి 12 సమస్యలు: విద్యుత్ జేఏసీ ఛైర్మన్**

తమ డిమాండ్ల పట్ల ఏపీ ప్రభుత్వం సానుకూలంగా చర్చిస్తే సమ్మెను విరమిస్తామని ఏపీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. కొంత సమయం అని ఎప్పటినుంచో చెబుతున్నారని.. కాబట్టి ఇప్పుడు మరోసారి సమయం ఇవ్వలేమని తేల్చి చెప్పారు. 12 సమస్యలు ప్రభుత్వం దృష్టిలో తీసుకెళ్లినట్లు చెప్పారు. బుధవారం సాయంత్రం వరకు ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమ్మె ద్వారా వినియోగదారులను ఇబ్బంది పెట్టాలనేది తమ ఉద్దేశం కాదని.. వినియోగదారులు అర్థం చేసుకోవాలని చంద్రశేఖర్ కోరారు.

అనామలీస్ ఉంటే సరిచేసి పేస్కేలు ఫిక్స్ చేయడానికి ఏపీజెన్‌కో ఎండీ నేతత్వంలో డిస్కంల సీఎండీలతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈ సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీఎస్ జవహర్ రెడ్డి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ చక్రధర్ బాబు, సీపీడీసీఎల్ సీఎండీ పద్మా జనార్దన్ రెడ్డి, ట్రాన్స్‌కో జేఎండీ మల్లారెడ్డి, ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శి కుమార్ రెడ్డి, జేఏసీ నేతలు చంద్రశేఖర్, ప్రతాప్ రెడ్డి, సాయికష్ణ, శేషారెడ్డి, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధుల దుర్వినియోగం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిధులు స్వాహా చేస్తున్నారంటూ, ఇప్పటికే సర్పంచ్‌లు ఢిల్లీ వేదికగా ఆందోళనలు కూడ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మండలాల వారీగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు వీరికి మద్దతుగా రాజకీయ పార్టీలు కూడ రంగంలోకి దిగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి భారతీయ జనతా పార్టీ సన్నద్ధం అవుతోంది. సర్పంచ్‌లు చేస్తున్న ఆందోళనకు గతంలోనే భారతీయ జనతా పార్టీ మద్దతు పలికింది. పంచాయితీల నిధులను స్వాహా చేస్తే గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయని భారతీయ జనతా పార్టీ ఇప్పటికే గళం విప్పింది. ఇదే విషయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర స్థాయిలో నాలుగు జోన్‌లలో నిర్వహించిన బీజేపీ జోనల్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. గాంధీ మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం రావాలని కేంద్రం నేరుగా గ్రామ పంచాయితీలకు నిధులు విడుదల చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులకు మోకాలొడ్డుతోందని పురంధేశ్వరి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల గ్రామ పంచాయితీల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితిలు ఏర్పడుతున్నాయని ఈ విషయాలను రాష్ట్ర వ్యాప్త పర్యటనలో తాను గుర్తించానని, పురందేశ్వరి వ్యాఖ్యానించారు. సర్పంచ్‌ల హక్కుల సాధనకు పోరుబాట పడుతున్నామని పురందేశ్వరి స్పష్టంగా ప్రకటించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్‌ల వద్ద ఆందోళన కార్యక్రమాలకు పురందేశ్వరి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు పార్టీ క్యాడర్ అంతా కలసి కట్టుగా పని చేయాలని, స్థానిక నాయకత్వం పంచాయితీల కోసం ఆందోళనలు పాల్గొనాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర నేతలు, కోర్ కమిటీ సభ్యులుతో ఆడియో, వీడియో కాన్ఫరెన్సులు కూడా దగ్గుబాటి పురంధేశ్వరి నిర్వహించారు. అన్ని స్థాయిల బీజేపీ నేతలు కలెక్టరేట్ల ఎదుట జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటారు

## అవిశ్వాసంపై రెండోరోజూ వాడీవేడి చర్చ

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ నేతల మీద ఎక్కువ దృష్టి పెట్టాను. అందువల్ల నేను బహుశా మిమ్మల్ని బాధించి ఉంటాను. ఈరోజు నేను అదానీ గురించి మాట్లాడనని చెప్పారు. సుప్రసిద్ధ పర్షియన్ కవి రుమిని ప్రస్తావిస్తూ, తాను బీజేపీ మీద అన్ని వైపుల నుంచి దాడి చేయబోవడం లేదన్నారు. అవిశ్వాస తీర్మానాన్ని ప్రస్తావిస్తూ మణిపూర్ అంశంపై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రాన్ని దేశంలో భాగంగా మోదీ సర్కార్ చూడడం లేదని విమర్శలు చేశారు. తాను మణిపూర్‌కి వెళ్లి అక్కడి బాధితులను పరామర్శించానని, ప్రధాని మోదీ మాత్రం ఇప్పటి వరకూ ఆ పని చేయలేదని విమర్శించారు. 'ప్రధాని మోదీకి మణిపూర్ మన దేశంలోని భాగం కాదు. ఆ రాష్ట్రాన్ని మోదీ సర్కార్ ముక్కలు చేసింది' అంటూ విరుచుకుపడ్డారు. మణిపూర్‌లో భారత్‌ని హత్య చేశారంటూ తీవ్రంగా విమర్శించారు. మణిపూర్‌లో పర్యటించినప్పుడు చాలా మంది బాధితులను ఓదార్చినట్టు వెల్లడించారు. కళ్లముందే భర్తను కాల్చి చంపినట్టు ఓ బాధితురాలు తనతో చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వివరించారు. విమర్శల్లో భాగంగా ప్రధాని మోదీని రావణాసురుడితో పోల్చారు. రావణాసురుడి ఇద్దరి మాటలనే వినేవాడని, మోడీ కూడా అదానీ, అమిత్‌షా మాటలు తప్ప ఇంకెవరి మాటల్నీ వినిపించుకోరన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి మణిపూర్ మన దేశంలో భాగంగానే కనిపించడం లేదు. ఆ రాష్ట్రంలో ఇండియాని బీజేపీ హత్య చేసింది. మణిపూర్ రెండు ముక్కలుగా చీలిపోయిందనేది వాస్తవం. అసలు ఇప్పుడా రాష్ట్రం ఉనికే కనిపించడం లేదు. బీజేపీ ఎంపీలు మమ్మల్ని రాజస్థాన్‌కి వెళ్లమని సలహా ఇచ్చారు. నేను వెళ్తున్నాను. ప్రధాని మోదీ రావణాసురుడిగా మారిపోయారు. మొత్తం దేశాన్ని తగలబెడుతున్నారు. ముందు మణిపూర్‌తో మొదలు పెట్టారు. ఇప్పుడు హరియాణాలో ఇదే జరుగుతోంది. దేశం మొత్తాన్ని ఇలా తగలబెట్టాలనుకుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా తనకు చాలా మంది గొప్ప శక్తిని, బలాన్ని అందించారన్నారు. ఈ యాత్రలో తనకు ఓ బాలిక ఓ లేఖ ఇచ్చిందని, అందులో, రాహుల్, నేను మీతో కలిసి నడుస్తున్నానని ఉందని తెలిపారు. ఆమె మాత్రమే కాకుండా అనేక మంది తనకు బలాన్ని ఇచ్చారని చెప్పారు. తనకు బలాన్నిచ్చినవారిలో రైతులు ఉన్నారన్నారు. అదానీ వ్యవహారం పై మాట్లాడనంటూ బీజేపీపై సెటైర్లు వేశారు. ఇదే క్రమంలోనే అవిశ్వాస తీర్మానంపై మాట్లాడిన రాహుల్ గాంధీ.. ముందుగా భారత్ జోడో యాత్ర గురించి మాట్లాడారు.

## ఎవరి కళ్లలో ఆనందం కోసం అర్చకుడి యజ్ఞోపవీతం తెంచారు?

(మొదటిపేజీ తరువాయి)

తెగబడ్డారు. హిందూ ఆలయాలు, ఆస్తులపై పూర్తి ఆధిపత్యాన్ని చెలాయించే క్రమంలోనే వైసీపీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు ఒడిగడుతోంది. దీన్ని స్థానిక వైసీపీ నేత చేసిన దాడిగా సరిపుచ్చలేం. యథానాయకుడు.. తథా అనుచరుడు అనే విధంగా తయారయ్యారు. ఎవరి కళ్లలో ఆనందం కోసం అర్చకుడిపై దాడి చేసి యజ్ఞోపవీతాన్ని తెంచేశారో ఆ పరమేశ్వరుడికే తెలియాలి. ఈశ్వరుని సన్నిధిలో దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ ఘటనతో పాటు రాష్ట్రంలోని హిందూఆలయాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరి, దాడులపై కేంద్రానికి నివేదిక అందజేస్తామని పవన్ పేర్కొన్నారు.

## తప్పుడు సాక్ష్యాలతో కేసులు పెట్టారు

(మొదటిపేజీ తరువాయి)

హత్యాయత్నం కేసు పెట్టారు. ఇదెక్కడి దుర్మార్గమో నాకు అర్థం కావట్లేదు. ఎన్ఎస్జీ, మీడియా, ప్రజలసాక్షిగా నాపైదాడి జరిగింది. చాలాసార్లు నాపై దాడికి యత్నించారు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే.. నన్ను ప్రజలమధ్య తిరగనీయకుండా చేయడానినే ఈ కేసులు పెడుతున్నారు. దాడికి కుట్ర పన్నితే.. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. పుంగనూరులో వైసీపీ నేతలు రోడ్డు మీదకు ఎందుకు వచ్చారు? పోలీసులు వారిని ఎందుకు అరెస్టు చేయ లేదు. వందలాది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు సాక్ష్యాలతో కేసులు పెట్టారు. ఘటనాస్థలిలో లేని వారిపైనా కేసులు నమోదు చేశారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పోలీసులు సైతం అమానుషంగా వ్యవహరించారు. అందుకే అక్రమ కేసులు, దాడి ఘటనపై సమగ్ర విచారణ చేయాలని కోరుతున్నాను. అసమర్థనాయకుడు సీఎం అయితే.. వ్యవస్థలు ఇలానే ఉంటాయి' అని చంద్రబాబు మండిపడ్డారు.

## అసెంబ్లీలో కొత్త రూల్స్..

న్యూఢిల్లీ, ఆగస్టు 8 : అసెంబ్లీకి హాజరయ్యే ఎమ్మెల్యేలు తమతోపాటు అసెంబ్లీలోకి ఏవైనా తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఇతరులకు అనుమతి ఉండదు. కానీ ఇకపై అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ఎమ్మెల్యేలు సైతం తమ ఫోన్లను లోనికి తీసుకెళ్లడానికి వీల్లేదు. అదేంటీ ఎక్కడ ఇటువంటి రూల్ ఉంది? అని అనుకుంటున్నారా? కొత్తగా ఉత్తరప్రదేశ్‌లో ఈ రూల్‌ను తీసుకురానున్నారు. వీటితోపాటు మరికొన్ని కొత్త నిబంధనలను కూడా రూపొందించారు. వాటిపై బుధవారం అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేసిన తరువాత వాటిని అమలు చేయనున్నారు. అసెంబ్లీలో బిగ్గరగా నవ్వరాదని.. సభలో ఎటువంటి పత్రాలు చించకూడ దు. స్పీకర్‌కు వెన్ను చూపేలా నిల్చోవడం లేదా కూర్చోవడం చేయకూడదు. ఇటువంటి కొత్త నిబంధనలు ఇకపై బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అమలు కానుంది. ఉత్తరప్రదేశ్ శాసనసభ విధివిధానాలు, సభలో ప్రవర్తనకు సంబంధించిన కొత్త నియమాల బిల్లు-2023ను సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. దీనిపై బుధవారం చర్చ జరిపిన తర్వాత ఈ బిల్లును ఆమోదించనున్నట్లు యూపీ అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా ప్రకటించారు. కొత్త నిబంధనల ప్రకారం శాసనసభ్యులు సభలో ఎలాంటి పత్రాలను చించే వీలుండదు. సభలో వారు మాట్లాడుతున్నప్పుడు గ్యాలరీలో ఎవరి వైపు చూడటం చేయకూడదు. సభ్యులు వంగి స్పీకర్ స్థానాన్ని గౌరవించాలి. ఎమ్మెల్యేలు సభలోకి ప్రవేశించేటప్పుడు, బయటకు వెళ్లేటప్పుడు లేదా కూర్చున్నప్పుడు, వారి సీట్ల నుంచి లేచేప్పుడు స్పీకర్‌కు వీపు చూపకూడదు. సభలోకి ఆయుధాలు తీసుకురావడం లేదా ప్రదర్శించడం నిషేధం. సభ్యులు లాబీలో పొగతాగరాదు. బిగ్గరగా మాట్లాడటం లేదా నవ్వడం చేయకూడదు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాలను 14రోజుల నుంచి ఏడు రోజులకు తగ్గించనున్నట్టు తెలిసింది. సభ్యులు ఎటువంటి సాహిత్యం, ప్రశ్నాపత్రం, పుస్తకం లేదా పత్రికా వ్యాఖ్యలను సభలోకి తీసుకురాకూడదని కొత్త నిబంధనల్లో రూపొందించారు.

## అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తాం

కుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డు పలవారిగానిమిట్ట(గట్టు)లో కుప్పం నుండి కేజి ఎఫ్ రైల్వే పనులు జరుగుతున్న తరుణంలో కొంత మంది స్థానికుల పంట పొలాలు, ఇల్లులు పోతాయని వైస్ చైర్మన్ హఫీజ్ దృష్టికి తీసుకొచ్చారు వెంటనే స్పందించిన ఆయన బుదవారం అక్కడి ప్రజలకు మనో ధైర్యాన్ని నింపి అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తాను అని హఫీజ్ హామీ ఇచ్చారు.

## హరో హర నామస్మరణలతో ఆలయాలు

- సోమలలో సాముహిక కావిళ్లు ఊరేగింపు




సోమల, ఆగస్టు 9, మనం న్యూస్ : పుంగనూరు నియోజకవర్గంలోని శ్రీ వళ్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు పుష్పకావిళ్లు సమర్పించను వచ్చిన భక్తులతో క్రిక్కిరి శాయి. హరో హరా నామస్మరణతో మార్మోగాయి. చౌడేపల్లిలో వెలసిన షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, సోమల సమీపంలోని బంగారు తిరుత్త ణి వద్ద వెలసిన శ్రీ పళ్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, సదుం గార్గేయ నది ఒడ్డున వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలలో బుధవారం ఆడి కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కులు ఉన్న భక్తులు వేలాధిగా పుష్పకావిళ్లకు పూజలు నిర్వహించి, ఆలయాలు చేరుకుని చెల్లింపులు నిర్వహించారు. అలాగే సోమల మండల కేంద్రంలో వందలాది పుష్పకావిల్లు ప్రదర్శనగా బంగారు తిరుత్తణి ఆలయమునకు చేరుకున్నాయి. ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు పూర్తి ఏర్పాటు చేశారు. ఆడి కృత్తిక ఉత్సవాలలో ఎలాంటి సంఘటనలు చేసుకోకుండా రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఆలయ కమిటీల చే తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. గార్గేయ నది ఒడ్డున వెలసిన సుబ్రహ్మణ్య స్వామి సేవలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి పాల్గొన్నారు. నంజం పేట మల్లేశ్వ రం వద్ద వెలసిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి కన్నుల పండుగగా కళ్యాణోత్సవం నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



కుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి 19 వార్డులో నివాసముంటున్న తెలుగుదేశం నిరుపేద కార్యకర్త సందీప్ కుమార్ చనిపోవడంతో బుదవారం చంద్రబాబు నాయుడు తరపున నుండి దహన క్రియలకు గాను 10వేలురూపాయలు కౌన్సిలర్ జిమ్ దాము జాకీర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జయమ్మ, చంద్ర, రాజా పాల్గొనడం జరిగింది.

## గుడుపల్లి రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో రాయితీతో ఎరువులు సరఫరా



కుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్ : గుడుపల్లి మండలం లోని రైతులకు రాయితీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని యూరియా,45 కిలోలు రాయితీ పోనూరూ. 266.50.డి ఏ పి (ఎస్పిఐసి)- 50 కిలోలు రూ.1350/- తో సరఫ రా చేయుటకు గుడుపల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో మరియు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో కలదు కావున రైతులు పై అవకాశం ను ఉపయోగించుకోవలసినదిగా వ్యవసాయ శాఖ అధికారులు కోరడమైనది.

# ప్రతి గిరిజన బిడ్డ చదువుకోవాలి

- ప్రతి గిరిజనుడికి ఆధార్ కార్డు ఉండాలి
- జిల్లాలో ఆధార్ కార్డు లేని గిరిజనులు ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్







చిత్తూరు,ఆగస్టు 9, మనం న్యూస్ : ప్రతి గిరిజన కుటుంబం లోని పిల్లలు బడికి వెళ్లి చదువు కోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాష్ట్ర పాల ఏకల చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, జడ్పీ వైస్ చైర్పర్సన్ రమ్య,మహిళ సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ భారతి,జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్.మూర్తి తో కలసి స్థానిక డిఆర్డీఏ సమావేశం హాల్ నందు నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామొదటి పోస్టింగ్ గిరిజన ప్రాంతంలో పని చేయడంవల్ల గిరిజనుల జీవన విధానం,వారి స్థితిగతులు,కుటుంబ పరిస్థితులను అప్పుడే తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలన్నారు. వాళ్లు చదువుకుంటే వాళ్ళ జీవితాలు అభివృద్ధి చెందుతాయని వారే మిమ్మలను పోసించగలరని తెలిపారు. ప్రతి గిరిజనునకి ఆధార్ కార్డు ఉండాలి, ప్రతి గిరిజన బిడ్డ చదువుకోవాలని సూచించారు. గిరిజనులు ఎవరు కూడా ఆధార్ కార్డు లేదని,మాకు ప్రభుత్వ పథకాలు రావడం లేదని ఎవ్వరు చెప్పకూడదని తెలిపారు. ఆధార్ కార్డు లేకుండా ప్రభుత్వ పథకాలు పొందలేని వారు ఉంటే కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని, అలాంటి వారి అందరికి ఆధార్ కార్డులు తీసిఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం విద్యకు అధిక ప్రధాన తీస్తుందని తెలిపారు. కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి మంచి ఆలోచనతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెట్టడం జరిగిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేక జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు పొందేలా చర్యలు చేపట్టారని తెలిపారు. విద్య అయితే అంగన్వాడి నుండి విదేశీ విద్య వరకు ప్రభుత్వము అమ్మ ఒడి,జగనన్న వసతి దీవెన,విద్య దీవెన,జగనన్న విదేశీ విద్య పథకం ద్వారా విదేశాలలో చదువుకొనే అవకాశం కల్పించదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన ప్రజల అన్ని రకాలగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలను గిరిజనులకు అందజేస్తుందని, ఇంకా ఎవరైనా ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉంటే అలాంటివారు సచివాలయం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గిరిజనులలో చైతన్యం వచ్చి గిరిజన పిల్లలందరిని చదివించుకోవలన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలలోని, విద్యలోను రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని ఉపయోగించుకొని గిరిజనులు అందరు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అంతకుముందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (పబ్లిసిటీ) పి.వెంకట్రమణ, ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య, వార్డెన్ హరి నాద్ రెడ్డి, ముత్తు ,రెడ్డి గోపాల్, పూర్ణిమ, సుమయాబాను, సమాచార శాఖ విశ్రాంతి ఉద్యోగి ఇ. రఘురామ్, డి వి యం సి సభ్యుడు దేవరాజులు, మాలే గిరిధర్, మునీంద్ర నాయక్, మురగయ్య, సుబ్బరాజు, శ్రీనివాసులు, సుగుణమ్మ, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవం వేడుకలు



పీలేరు, ఆగస్టు 9, మనం న్యూస్: పట్టణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆర్.జి.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. వివేకానంద విగ్రహ కూడలి నుండి గిరిజనులు, విద్యార్థులచే నాలుగు రోడ్ల కూడలి, ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహింపబడింది. అంబేద్కర్ కూడలి నందు సమావేశం జరిగింది. నాలుగు రోడ్ల కూడలి మానవ హారం వేసి గిరిజనుల ఐక్యతను ప్రదర్శించారు. ర్యాలీ ఆద్యాంతం టపాసాల మోతలతో, డప్పుల దరువులతో, డ్రమ్ము వాయిద్యాలతో, గిరిజన మహిళల నృత్యాలతో, గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి, జై ఆదివాసి-జై జై ఆదివాసి లాంటి నినాదాలతో చేశారు అనంతరం అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాసులు, ఆర్.జి.ఎస్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితిలో తీర్మానం మేరకు 1994వ సంవత్సరము నుండి ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఏడాది ఆదివాసిదినోత్సవం జరుగుతుందని అన్నారు. కానీ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవం అంటూ ఆడంబరంగా ఉత్సవాలు జరుపుతున్నప్పటికీ గిరిజనులుకు పక్కా ఇండ్లు కూడా లేకుండా అడవుల్లో చెట్ల కింద తల దాచుకొని, పూరి గుడిసెల్లో మగ్గుతున్నందుకు సిగ్గుతో తలవంచుకోవాలని అన్నారు. వారికి కనీస మౌలిక సదుపాయాలు లేవని, చాలామంది గిరిజనులకు ఆధార్ కార్డులు కూడా లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గిరిజనుల హక్కుల సాధించుకోవాల ంటే గిరిజనులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాలనీ చిన్న, అన్నమయ్య జిల్లా గిరిజన నాయకుడు ఆవుల కాటయ్య, రాష్ట్ర గిరిజన యానాది నాయకులు గడ్డం శ్రీనివాసులు, టేకుమంద రెడ్డప్ప, కంబాల ఈశ్వరయ్య తిరుమల శెట్టి రమణ, ఆదినారాయణ, గిరిజన ఎరుకుల నాయకులు వెంకటగిరి రాజేష్, బాబు రమేష్, కంభా నాగరాజ, పోస్ట్ ఆఫీస్ దేవకుమార్, గిరిజన యానాది మహిళ నాయకురాలు నారాయణమ్మ,పులి మల్లీశ్వరి, గిరిజన సంక్షమ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞానగిరిపై భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించాం

- శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, ఆగస్టు 9, మనం న్యూస్: ఆడికృతిక పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన విజ్ఞాని గిరికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో ఆలయ అధికారులు దేవస్థానం తరపున భక్తులకు విస్తృత సదుపాయాలు కల్పించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విజ్ఞానగిరిపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు శ్రీ కుమారస్వామిని దర్శించుకునే విధంగా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామన్నారు.కావిడి మొక్కలు చెల్లించ డానికి ప్రత్యేక హుండీ ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులతో కలసి పర్యవేక్షిస్తూ భక్తులకు త్వరగా దర్శనం జరిగేలా చేశామని తెలిపారు. స్వామి వారికి జరిగిన అభిషేక సేవను భక్తులందరూ తిలకించేలా చొరవ చూపి అభిషేక సమయంలో క్యూ లైన్లను రన్ చేసి భక్తులకు దివ్యదర్శనం అనుగ్రహింపచేశామన్నారు. నారద పుష్కరిణి వద్ద కూడా తలనీలాలు సమర్పణ, స్నానాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయడంతో ఎక్కడ తోపులాటకు గురి కాకుండా ఆనందంగా ప్రశాంతంగా దర్శనానికి వెళ్తున్నారని దేవస్థానం అధికారుల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో జె వెంకట సుబ్బయ్య, అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఏఈఓ లోకేష్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది సబ్ టెంపుల్స్ ఇన్చార్జ్ యోగేష్, చైర్మెన్ సీసీ సుదర్శన్ రెడ్డి, మరియు దాము, మునిరాజు, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహిళా నేత అనారోగ్యంతో మృతి



రామకుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్ : రామకుప్పం మండలం సింగసముద్రం గ్రామపంచాయితీ కుప్పిగానపల్లి గ్రామానికి చెందిన టి. టి.డి.పి మహిళా నేత కుచ్చమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు పార్టీ నేతలు తెలియజేశారు ఈమె మృతి పట్ల నారా చంద్రబాబు నాయుడు ప్రగాఢ సానుభూతి తెలియజేసీ ఆకుటుంబానికి అర్థిక సాయం చేయాలని స్థానిక పార్టీ నేతలకు ఆదేశించడంతో చంద్ర బాబు నాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ తరపున దహన క్రియలు గాను మృతు రాలు కుటుంబానికి పార్టీ నేతలు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మృతదేహా నికి నివాళలర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షడు మాజీ జెడ్పిటిసి. టీ మునుస్వామి. సింగసముద్రం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఆర్కే.రామ్మూర్తి. ఎస్ జై శంకర్,సత్తి, జీ కృష్ణప్ప, హనుమప్ప, బాలకృష్ణ, సుబ్రహ్మణ్య చారి, గిరి దాసు, మాజీ సర్పంచ్ వెంకటేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో సంఘం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



వరదయపాలెం, ఆగస్టు 9, మనం న్యూస్: ఏపీ ఎన్ జీ ఓ ల రాష్ట్ర నాయకత్వం అధ్యక్షతన ఆగస్టు 21,22వతేదీలలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో జరగబోవు ఏపిఎన్జిఓ సంఘంరాష్ట్రమహాసభల పోస్టర్ ను సత్యవేడు శాసన సభ్యుల కోనేటి అదిములం ఆవిష్కరించారు.సభకు ఉద్యోగులందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. సభకు ముఖ్యమంత్రి వస్తున్నందున సమస్యలని పరిస్కరించుకోవచ్చని అయన సూచించారు. ఉద్యోగుల సమస్యలన్నింటిని క్రోడీకరించి రాష్ట్రసమావేశాలలో చర్చించి ప్రభుత్వం వద్ద పరిష్కారానికి గట్టి కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి స్వయంగా పాల్గొంటున్నందున ఉద్యోగుల దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్న ప్రధాన సమస్యలు తప్పక పరిష్కారం అవుతాయని ఉద్యోగులు ఆశాభావంతో వున్నారని సత్యవేడు తాలూకా అధ్యక్షులు బొప్పన లలిత్ కుమార్ పేర్కొన్నారు. తాలూకా కార్యదర్శి లీల మాధవ్ రావు మాట్లాడుతూ, ఉద్యోగుల విధులు నిర్వహణలో ఎక్కువ యాప్లను ప్రవేశపెట్టి వారివిధులను సంక్లిష్టం చేస్తున్నారన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, క్రాప్బుకింగ్ విధానంలో సమస్యలను తెలియజేశారు. ఉద్యోగుల సమస్యలపై ఏపిఎన్జిఓ సంఘం గత ఏడు దశాబ్దాలుగా చిత్తశుద్ధితో పోరాటం చేస్తోందన్నారు. సచివాలయం ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్యూల్ మాట్లాడుతూ గ్రామవార్డుసచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ సమావేశాలు తప్పక దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్షిక ఇంక్రూమెంట్లు, ప్రొబేషన్ డిక్లరేషన్, యూనిఫాం తదితర సమస్యలను పరిష్క రించడానికి సంఘం తరపున కృషిచేయనున్నట్లు తెలిపా రు.కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వాసు,నవీన్, ఓం ప్రసాద్, రమణ మూర్తి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విప్లవానికి 15 వసంతాలు పూర్తి

- శ్రీ సిటీ వైపు ప్రపంచం చూపు
- 52 వేల మందికి జీవనోపాధి
- మేక్ ఇన్ ఇండియా పదానికి, నినాదానికి నిలువెత్తు నిదర్శనం





తిరుపతి, ఆగస్టు 9, మన, న్యూస్: ఈ 15 సంవత్సరాల కాలంలో- ఆర్థిక మాధ్యంలో ప్రపంచ వ్యాపార రంగం అతలాకుతలమైన, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, విపత్కర పరిస్థితులలో, ప్రపంచాన్నే కమ్మేసిన కరోనా వలయాన్ని తట్టుకొని ఎదరని సంకల్పంతో తట్టుకొని నిలబడ్డ శ్రీ సిటీ పారిశ్రామిక వాడ యాజమాన్యానికి సలాం...... మరో 5 సంవత్సరాలలో లక్ష ఉద్యోగాలే టార్గెట్ తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని సత్యవేడు వరదయ్యపాలెం మండలాలలో 7000 ఎకరాలతో ప్రారంభించిన సిటీ పారిశ్రామిక వాడ లో ప్రస్తుతం నాలుగు బిలియన్ డాలర్ల పెట్టుబడులతో - దాదాపు రెండు బిలియన్ డాలర్ల ఎగుమతులతో దినదినాభివృద్ధి చెందుతు సంపద సృష్టి కేంద్రంగా - ఎన్నో సవాళ్లు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న శ్రీ సిటీ వైపు ప్రపంచం చూస్తుందంటే ప్రపంచ పారిశ్రామిక రంగంలో ఇదో అద్భుత ఘట్టం..... సంపద సృష్టించడానికి అనువైన ప్రదేశాన్ని ఎన్నుకొని, పరిశ్రమల స్థాపనకు- ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రపంచ స్థాయిలో కాకలు తీరిన వ్యాపారవేత్తల చూపును ఆకర్షించి, దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఏకైక పరిశ్రామిక నగరముగా- భారతదేశంలో ఉన్న 10 పారిశ్రామిక నగరాలలో ఒకటిగా నిత్యం సవాళ్లను ఎదుర్కొంటూ, ఛేదించుకుంటూ తమ పదునైన ఆలోచనలను ఆత్మవిశ్వాసంతో అమలు చేస్తూ 15 సంవత్సరాలలో దాదాపు 33 వేలకోట్ల పెట్టుబడులతో -205 పరిశ్రమలను స్థాపింపచేసి దాదాపు 17 వేల కోట్ల రూపాయల ఎగుమతులు చేస్తూ.... ప్రత్యక్షంగా 52 వేల మందికి ఉపాధిని కల్పిస్తుండడం గమనార్హం... 52 వేల మంది ఉపాధి పొందుతున్న వారిలో సగభాగానికి పైబడి మహిళలే ఉండడం... కొసమెరుపు.... ప్రభుత్వం సంకల్పించిన మహిళా సాధికారికతకు పురుడు పోసిన శ్రీ సిటీ ఏది ఏమైనా ఇక్కడ ముఖ్యంగా గమనించాల్సిన విషయం... శ్రీ సిటీ ఎండి రవిసన్నారెడ్డి- ప్రపంచ వ్యాపార రంగంలో సక్సెస్ కావాలని తన ఆలోచనలను వ్యాపారం నీతితోనే మాత్రమే ఆలోచించలేదు... పర్యావరణ ప్రేమికుడిగా స్థానికంగా ఈ ప్రాంత వాసుడిగా ఇక్కడి ప్రజల భవిష్యత్తు, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాలుష్య రహిత పరిశ్రమలను స్థాపించడం గమనార్హం... ఈ విషయమై విమర్శకులు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.... వ్యాపార లావాదేవీలకే పరిమితం కాకుండా శ్రీ సిటీ తరపున చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా శ్రీ సిటీ పరిధిలోని గ్రామాలలో ఉజ్వల భవిష్యత్తు ఉన్న పిల్లలకు మెరుగైన, విద్యా- వైద్యం పై దృష్టి సారించి, మరోవైపు గ్రామాలలో సేవా కార్యక్రమాలు కూడా చేపండుతుండడం..... వారి వ్యాపార మరియు సేవా భావానికి సలాం

# నా దేశం ఉత్సవాల్లో యువత భాగస్వామ్యం కావాలి

- పిడికిలి మట్టితో యువత మట్టి దీపాలను వెలిగించి చెట్లను నాటి జాతీయ జెండాలను ఎగురవేయాలి
- ఆగస్టు 13 వ తేది నుండి 15 వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా ఎగురవేయాలి
- పర్యాటక శాఖ మంత్రి రోజా





తిరుపతిటౌన్, ఆగస్టు 9, మనం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నా భూమి –నా దేశం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రశీ అంతట నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం తిరుపతి జిల్లా వడమాలపేట టి సి అగ్రహారంలో ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నా భూమి– నా దేశం వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి మాట్లాడుతూ.. మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం కృషి చేసిన మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునేందుకు ఈ ఆజాదీకా అమృత మహోత్సవ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జీవితంలో ప్రతిరోజు అణువణువునా ఈ భరతమాతరం కోసం మన ముందుకు నడిచేల ప్రధానమంత్రి గారి చెప్పిన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలి అని అన్నారు. సారవంతమైన నేలను భావితరాలకు అందించడశీ మరియు పుడమి తల్లిని కాపాడుకోవాలనే ముఖ్యమంత్రి ఆశయశీ మేరకు ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాలని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, అన్ని నియోజకవర్గాల్లోను నా భూమి –నా దేశం నినాదంతో చేపట్టే... దేశ భక్తిని చాటే ఈ ఉత్సవాల్లో రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పిడికిలి మట్టితో యువత, మట్టి దీపాలను వెలిగించి చెట్లను నాటి, జాతీయ జెండాలను ఎగుర వేయాలని కోరారు. మన రాష్ట్రంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా...అల్లూరి సీతారామరాజు గారి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చేత ఆవిష్కరింపచేశామని, ఆ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు నెల 13వ తేదీ నుండి 15 వ తేదీ వరకు మన రాష్ట్రంలో హర్ ఘర్ తిరంగాను...పెద్ద ఎత్తున నిర్వహించడశీ జరుగుతుంది అన్నారు. ప్రతీ ఇంటిమీద మన మువ్వన్నెల జెండాను రెపరెపలాండించి మన దేశభక్తిని చాటుకోవాలని కోరారు. మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన సమరయోధులను స్మరించుకుంటూ జీవితంలోని ప్రతీ రోజు, ప్రతి క్షణం, శరీరంలోని ప్రతి అణువు మాతృభూమి కోసం జీవించడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. స్వతంత్ర సమర యోధుల స్మారకార్థం శిలా ఫలకాలను ఏర్పాటు చేయాలని, ఒక పిడికిలి మట్టితో పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయాలని, 75 దేశవాళీ చెట్లతో అమృత వాటిక సృష్టితో వసుధా వందనం చేయాలని, వీరన్ క వందన్ తో దేశంలోని వీరులను, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించాలని, జాతీయ జెండాను ఎగురవేయడం మరియు జాతీయ గీతం– జన గణ మన ఆలపించడం వంటి దేశభక్తి కార్యక్రమాలు చేట్టాలని అన్నారు. దేశంలోని ప్రతి గ్రామ పంచాయితీ కూడా మాతృభూమికి కృతజ్ఞత చూపడంలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో దేశం కోసం పోరాడిన అమరవీరులను, వీరులను స్మరించుకునేందుకు మంత్రి గారు స్మారక శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. మన దేశం కోసం పోరాడిన వారి త్యాగాలను గౌరవిస్తానని మరియు దేశ రక్షణ పురోగతికి నన్ను నేను అంకితం చేస్తానని గ్రామ ప్రజలతో పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు.. అంతరం పిడికిలి మట్టిని తీసుకొని అందరూ చేత కలశం లో వేయించారు. నా భూమి – నా దేశం కార్యక్రమానికి సంబంధించి శిలా ఫలకం గావించి చెట్లను నాటి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ఇ.డి మల్లిరెడ్డి, రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డ్వామా పి.డి శ్రీనివాస్ ప్రసాద్, సెట్విన్ సీఈవో మురళి, ఎం పి పి విజయలక్ష్మి, ఎంపిడివో భానుమూర్తి, తాసిల్దార్ సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది, పాఠశాల టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి ఎన్ జి ఓ లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం జరిగింది శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలను చదివించాలని అప్పు డే మార్పు అభివృద్ధి సాధ్యం ఆన్నారు ఒకరి క్రింద పని చేయ డమే కాకుండా మనం ఉద్యోగాలు కల్పించే స్థాయిలో ఎదగాలని ఆక్షేపించారు చారిట్రబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి గిరిజన పిల్లలకు చదువులుచెప్పించాలని కోరారు ప్రమో షన్లలో రిజర్వేషన్ల కోసంపో రాడాలని మన హక్కులు కోసం ఐక్యంగా పోరాడాలని వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చితే సహించమని అన్నారు నాగభూష ణం మాట్లాడుతూ సమస్యలు వచ్చి నప్పుడు అందురూ ఐక్యంగాకలసి పోరాడాలని కోరారుస్వ రస్వతి అసిస్టెంట్ ప్రొఫసర్ గిరిజనులు గా చలామణి కావాలం టేప్రత్యేక బాష,నైపుణ్యం వేష ధారణ ఉండాలి పలు భాషలు సరళంగా మాట్లాడ గలిగే మనము ఎందుకు అభివృద్ధి కాలే మో ఆలోచించాలి మనకు ఉన్న ప్రత్యేక పతకాలు అవగాహన కల్గి అభివృద్ధి చెందాలి తరం మారాలంటే పిల్లలను చదివిం చాలని అన్నారునరేంద్ర మాట్లాడుతూ గిరిజనులు మైదాన ప్రాంతాన్ని వృత్తిరీత్యా వచ్చిన వేషధారణ భాష ఆచారాలు సంప్రదాయాలు ఒదులు కోకూడదు ఉద్యమాల ద్వారా పోరాడి హక్కులను సాధించుకోవాలి అని అన్నారుకామరాజ్ నాయక్ మాట్లాడుతూ మానవ హక్కులు కల్పించిన డాక్టర్ అంబేద్కర్ గారిని స్మరించుకోవాలని తెలియ జేసినారు రవి నాయక్ ఏబి బి ఎస్ ఎస్ మాట్లాడుతూ గిరిజనులుఐక్యంగా ఉండాలని వి ద్యా ,ఉపాధి అంది పుచ్చు కోవాలని ఓటు వేసే టప్పుడు గిరిజ నులు అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ఓటు అనేది మన ఆయుధం అని దానిని సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేసుకోకూడదని తెలిపారు గ్రామాల్లోని సమస్యలను తెలియ జేస్తే పరిష్కార దిశగా ముందుండి చేస్తామని గిరిజనులపై ఎవరైనా దాడి చేస్తే సహించేది లేదని ఎస్టీలకు ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు గిరిజనులకు అందేలా అధికారుల ను కోరారు ఈ కార్యక్రమంలో. శ్రీదేవి (ఎంఈఓ) కృష్ణప్ప శ్రీనివాసులు నాయక్, ఆనంద్ నాయక్ ,రమేష్ నాయక్, రవినాయక్, పోలీసు హరి నాయక్, నారాయణ, నాగేశ్వర రావు తదితరులు గిరిజన నాయకులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరబాట్లకు తావులేదు

- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 9, మనం న్యూస్: ఓటర్ల జాబి తాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సిద్ధం చేస్తున్నామని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి నియోజక ఓటర్ల జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో తన ఛాంబర్ నందు బుధవారం కమిషనర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడు తూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ కేంద్రాలకు 265 మంది బూత్ లెవెల్ ఆఫీసర్ల ను నియమించామని అన్నారు. వీరు వీరి పరిధిలోని ఇంటింటికీ ఎవరైనా ఇల్లు మారారా, మరణించారా, మైగ్రేట్ అయ్యారా అని సర్వే నిర్వహించి రిపోర్ట్ సిద్ధం చేస్తారని అన్నారు. 18 యేళ్ళ నిండి ఓటు నమోదు చేసుకొని వారి వద్ద ఫార్మ్ 6 తీసుకోవాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారికి ఏమైనా అనుమానాలు ఉన్నా బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్లతో కలసి నివృత్తి చేసుకోవాలన్నారు. వారి సరైన సమాధానం దొరకని పక్షంలో నేరుగా పై అధికారులను కలసి నివృత్తి చేసుకోవాలన్నారు. అలాగే ఎలక్షన్ డోర్ నంబర్లు ప్రతి ఇంటి వద్ద వేయించాలని ఎన్నికల సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డి.టి.జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాపు సంక్షేమ సేన 3వ ఆవిర్భావ దినోత్సవం

- రాష్ట్ర సంక్షేమం కోసమైనా జనసేనాని సీఎం కావాలి
- హరి రామ జోదయ్య ఆకాంక్ష
- కాపు సంక్షేమ సేన పిలుపు



తిరుపతి, ఆగస్టు 9, మనం న్యూస్: నేటి వైసిపి ప్రభుత్వ దోపిడి, గుండా గిరి పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దారుణమైన పరిస్థితులను వివరించిన కాపు సంక్షేమ సేన నేతలు..ఆంధ్ర ప్రదేశ్ అవినీతి కి కేరాఫ్ అడ్రస్ అయిన వైసిపి పాలనలో ప్రజలు పూర్తిగా దోపిడీకి గురయ్యారని , రాష్ట్రం తిరిగి సుభిక్షంగా ఉండాలంటే జనసేనాని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని , కాపు సంక్షేమ సేన నాయకులు అభిప్రాయపడ్డారు..బుధవారం ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇన్చార్జి కిరణ్ రాయల్, మరియు న్యాయవాదులు, డాక్టర్లు, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.. కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆకేపాటి సుభాషిని, రాష్ట్ర అధికార ప్రతినిధి మెరుపుల మహేష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కీర్తన , ముక్కు సత్యవంతుడు, వనజ, లక్ష్మి, లావణ్య , గుట్ట నాగరాజు రాయల్, రాజేష్ యాదవ్, కరుణానిధి, యుగంధర్, హిమవంత్, ఈశ్వరాయల్, పవన్, ఆదికేశులు, రాంబాబు, వెంకట్, శ్రీ రామ్ లోచన్, కలప రవి, ప్రసాద్, హేమ కుమార్, బాబ్జి, రాజేష్ యాదవ్, హిమావంత్, రమేష్, రాజు, ఈశ్వర్ రాయల్, మస్తాన్ రాయల్ తదితరులు హాజరుకాగా కుల , మతాలకు అతీతంగా.. ఇందులో ప్రధానంగా కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు ఏర్పాటుచేసిన ఈ సభ సారాంశం.. చరిత్ర నుండి రెండు ప్రధాన కులాలు రాజ్యమేలుతున్న ఈ తరుణంలో కాపు కులం నుండి ఓ సైనికుడిలా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలను కాపాడేందుకు అన్నింటిని త్యజించి... ఈ దోపిడీ పార్టీల అంతం చూసేందుకు ఎన్నికలలో పోటీ చేయనున్నారని జనసేన పార్టీ తరుపున రాష్ట్రంలో బరిలో దిగే అభ్యర్థుల విజయం రాష్ట్ర సంక్షేమానికి జయం కలుగుతుందని కొనియాడారు..పవన్ కళ్యాణ్ మరో సుభాష్ చంద్రబోస్ లా అన్ని కులాలలో ఆయన అభిమానులు ఉన్నారు కనుక ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలశీదరిని కలుపుకొని రాష్ట్రంలోని ప్రజలందరికీ సంపూర్ణ న్యాయం చేసేందుకు మూడో ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న జనసేనకు మనం మద్దతు ఇస్తే మన భవిష్యత్తు బంగారు బాట అవుతుందని, కాపు సంక్షేమసేన మూడోవ ఆవిర్భావం దినోత్సవంగా ఇది హరి రామ జోగయ్య ఆకాంక్ష అని తెలియజేశారు. రాష్ట్ర శ్రేయస్సు కోరే ప్రతి ఓటరు ఒక్కసారి పవన్ కళ్యాణ్‌కు అవకాశం ఇవ్వాలని, అవినీతి దోపిడి దారులైన వైకాపా అధిష్టానంకు ఒక్క ఛాన్స్ ఇచ్చి పూర్తిగా దోపిడీకి గురయ్యారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ అధికార పార్టీ దోపిడీదారులకు మరో అవకాశాన్నిశీ ఇచ్చి మరో తప్పు చేయకూడదని ఓటర్లను ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కుల సంఘ నాయకులు అభ్యర్థించారు.

## జిల్లాలో 460 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా

- ఉపముఖ్యమంత్రి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



తిరుపతి, ఆగస్టు 9, మనం న్యూస్: వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కింద ఏప్రిల్ – జూన్ – 2023 త్రైమాసికంలో జిల్లాలో వివాహం చేసుకున్న అర్హులైన 460 జంటలకు రూ. 3.81 కోట్లు లబ్ధి చేకూరందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. బుధవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి జమచేసే కార్యక్రమం నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , సూళ్ళూరుపేట శాసన సభ్యులు సంజీవయ్య , జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి.కె.బాలాజీ , అధికారులు, లబ్ధిదారులు పాల్గొ న్నారు. ముఖ్యమంత్రి సమావేశ అనంతరం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కింద ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారని అందుకే ఈ పథకానికి వయస్సు తో పాటు కనీసం 10వ తరగతి చదవాలనే నిబంధన పెట్టారని ఆడపిల్లలను మంచిగా చదివించాలని సూచించారు. పేదల పాలిట పెన్నిది మన జగనన్న అన్నారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాటాడుతూ ఆడపిల్లల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, వారిని ప్రోత్సహించి బాగా చదివించాలన్నారు. జిల్లా లో ఇంటర్ క్యాస్ట్ చేసుకున్న దివ్యాంగులకు 4 జంటలకు రూ.6 లక్షలు, బి.సి.–ఎ 10 జంటలకు రూ.7.50 లక్షలు, బి.సి.–బి 5 జంట లకు రూ. 3.75 లక్షలు, బి.సి.–డి 4 జంటలకు రూ. 3 లక్షలు, ఎస్.సి 13 జంటలుకు 15.60లక్షలు, ఎస్.టి. 4 జంటలకు రూ. 3 లక్షలు, మైనా రిటీలు 18 జంటలకు 18 లక్షలు సాదారణ పెళ్లిల్లు అయిన బి.సి.–ఎ 63 జంటలకు రూ.31.50 లక్షలు, బి.సి.–బి 42 జంటలకు రూ. 21 లక్షలు, బి.సి.–డి 54 జంటలకు రూ. 27 లక్షలు, ఎస్.సి 222 జంటలుకు 2.22 కోట్లు , ఎస్.టి. 21 జంటలకు రూ. 21 లక్షలు ఇలా జిల్లాలో మొత్తం 460 జంటల తల్లుల ఖాతాలకు రూ.3,81,15,000/– జమ చేయడం జరుగుతున్నదని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును అందించి జంటలను దీవించారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరు పేట అర్డిఒ చంద్ర ముని , ఎస్ సి సంక్షేమ అధికారి చెన్న య్య, పిడి లు డి ఆర్ డి ఎ జ్యోతి, మెప్మా రాదమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడప కార్యక్రమం

- ఎమ్మెల్సీ భరత్



కుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడపకు కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు ఈ సందర్భంగా దాసీమాన పల్లి లో ఎమ్మెల్సీ భరత్ ఇంటింటి కి వెళ్ళి ఎథకాల లబ్ధిపై ఆరా తీసి ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని వివరించారు భరత్ గ్రామాల్లో పర్యటించి ప్రజలు సమస్యలను అడిగి తెలుసు కొన్నారు సంక్షేమ ప్రదాత జగనన్నఅని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారుఈ కార్యక్రమంలో జడ్పీటిసి కృష్ణ మూర్తి ,ఎంపీపీ వరలక్ష్మి గోపీ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటస్వామి, సర్పంచులు రామమూర్తి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల సస్యరక్షణపై ఉద్యానశాఖ ద్వారా రైతులకు అవగాహన



రామకుప్పం, ఆగస్టు 9, మనం న్యూస్ : రామకుప్పం మండలంలోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కొకన్వీనర్ చంద్రారెడ్డిమామిడి మేటి రైతు పి. వి సీతాపతి అధ్యక్షతన బుధవారం రామకుప్పం సైపుల్లా రైతు మామిడి తోటలో రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది మామిడి పంటలో కోత అనంతరం యాజమాన్య పద్దతులపై జిల్లా ఉద్యాన అధికారి డా ''డి.మధు సూధన రెడ్డి మరియు శాస్త్రవేత్త ,రెడ్డి రామ్ ఏరువాక కేంద్రం , చిత్తూరు వారు మామిడి పంట లో కోత అనంతర యాజమాన్య పద్ధతులుపై రైతులకు అవగాహన కల్పించారు.మామిడి పంటలో కోత అనంతరం చేపట్టే యాజమాన్య పద్ధతులు పై నే పంట దశలో వచ్చే దిగుబడి ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.మామిడి పంటలో సాగు ఖర్చులు తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించారు.మామిడి పంటలో కోత అనంతరం మామిడి చెట్లకు కొమ్మలు కత్తిరింపులు జరపాలన్నారు అనంతరం 1 లీటర్ నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మామిడి పంటలో జనుము,జీలుగ , పిల్లి పెసర లాంటి పచ్చి రొట్ట నిచ్చే పంటలను పెంచి కలియ దున్నాలని తెలిపారు 5. 10 సంవత్సరాల మామిడి చెట్టుకు సుమారుగా 100 కేజీ ల , పశువుల ఎరువు , 2కేజీ ల యూరియా, 5 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను చెట్టు మొదలు నుండి 3 – 4 అడుగుల దూరంలో 30–45 సెంటీమీటర్ల గాడి తీసి వేయాలన్నారు మామిడి తోటను వాలుకు అడ్డంగా రెండు సార్లు దున్నాలన్నారు ఎక్కువ సార్లు దున్నవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ. పి ఎం. ఏ. ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయక రెడ్డి, మరియు ప్రాజెక్ట్ మేనేజర్ అమరేంద్ర రైతు సంఘాల ప్రాముఖ్యత గురించి వివరించారు. వెంచూర అగ్రి టెక్ డైరెక్టర్ పెంచల్ కుమార్ మాట్లాడుతూ రైతు సైపుల్లా తన మామిడి చెట్లకు ఐఐటీ, చెన్నై మరియు ఐ.సి. ఏ. ఆర్ పూస కృషి ఇంక్యుబేట్ ప్రోడక్ట్ అయిన ఫిబ్–సోల్ ను వాడి అధిక దిగుబడిని సాధించామన్నారు. తిరుపతి వారు కలిసి రైతులకు సుమారు 350 ఎకరాలలో ఈ ఫిబ్–సోల్‌ను టమాటో, అరటి, బంతి, క్యాబేజి, మామిడి మరియు ఇతర పంటలలో వేసి సుమారు 20 % అధిక దిగుబడిని సాధించారని రైతులు తెలియజేసారు. ఉద్యాన సహాయ సంచాలకులు యు.కోటేశ్వర రావు మరియు ఉద్యాన అధికారి డింపు ప్రియా ఉద్యాన శాఖ లో అమలు అవుతున్న పథకాల పై రైతులకు అవగాహన కల్పించారు.

## ఒప్పందం ప్రకారమే చెల్లింపులు

- లీగల్ విషయాల్లోకి రాజకీయాలొద్దు



శ్రీకాళహస్తి, ఆగస్టు 9, మనం న్యూస్: స్థిరాస్తి కొనుగోలు విషయంలో పట్టణంలోని గోపాలకృష్ణాపురంకు చెందిన డేగా నాగభూషణమ్మకు ముందస్తుగా చేసుకున్న ఒప్పందం ప్రకారమే నగదు చెల్లింపులు చేశామనీ, తీరా వారి కుటుంబీకులు అడ్డం తిరగడం అన్యాయమని మాజీ కౌన్సిలర్, రియల్టర్ ఆర్కాడ్ ముత్తు వాపోయారు. కోర్టు పరిధిలో ఉన్న స్థిరాస్తి కొనుగోలు అంశాన్ని రాజకీయం చేసి లబ్దిపొందాలని టీడీపీ, జనసేన పార్టీలు చూడటం బాధాకరమని వాపోయారు. ముత్తు, ఆయన రియల్ వ్యాపార మిత్రులు సుబ్రమణ్యం రెడ్డి, కంచి గురవయ్యలు బుధవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నాగభూషణమ్మ వద్ద కొనుగోలు చేసిన సుమారు 15 వేల చదరపు అడుగుల ఆస్తిపై జనసేన, టీడీపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దాన్ని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి అపాదించాలని చూడటం అవివేకమ న్నారు. ఆ స్థలంపై ఉన్న కోర్టు వివాదాల దృష్ట్యా ఒక చదరపు అడుగు స్థలాన్ని రూ. వెయ్యికే కొనుగోలు చేస్తున్నట్లు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. స్థిరాస్తి మొత్తానికి రూ.1.80 కోట్లు చెల్లించాల్సి ఉండగా తాము మూడు దఫాల్లో రూ.50 లక్షలు చెల్లించినట్లు తెలియపరిచారు. కోర్టు వివాదం పరిష్కారానికి సుమారు రూ.20 లక్షలకు పైగా ఖర్చు చేసి నాగభూషణమ్మపై డిక్రీ తెచ్చినట్లు చెప్పుకొచ్చారు. తక్కిన నగదు కూడా చెల్లించేస్తామనీ, రిజిస్ట్రేషన్ కు రావాలని కోరుతుంటే నాగభూషణమ్మ, ఆమె అల్లుళ్ళు కుంటి సాకులు చెబుతూ అడ్డం తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెక్కడి న్యాయమని వారిని నిలదీస్తే వారిపై దౌర్జన్యం చేస్తున్నారనీ, వీరంతా బియ్యపు మధుసూదన్ రెడ్డి మనుషులంటూ దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ ఆస్తి కొనుగోలులో టీడీపీ, వైసీపీ కి చెందిన వారు కూడా ఉన్నారనీ, అయితే జనసేన వినుత, చంద్రబాబు, టీడీపీ సుధీర్ రెడ్డిలు తమ రాజకీయ పబ్బం కోసం ఇలా మాట్లాడటం అన్యాయమని వాపోయారు. నాగభూషణమ్మ, ఆమె కుమార్తెలు, అల్లుళ్ళు మాట మార్చడంపై తాము కోర్టుకెళ్ళామనీ, లీగల్ అంశంలోకి రాజకీయాలు ఎందుకు జొప్పిస్తారని ప్రశ్నించారు. ఇకపై ఈ విషయంపై దుష్ప్రచారం చేస్తే వారిపై కూడా న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో వేడుకగా ఆడికృత్తిక



తిరుపతి (టీటీడీ), ఆగస్ట్ 9, మనం న్యూస్: తిరుపతి లోని శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవా రం ఆడికృత్తిక పర్వదినం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్ర హ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిం చారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం చేపడతారు. సాయంత్రం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓసుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

## యువత వారి లక్ష్యాలు చేరుకోవాలి

- ఇంపాక్ట్ ఫౌండేషన్




తిరుపతి, ఆగస్టు 9, మనం న్యూస్ : ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో యువత వారి లక్ష్యాలను చేరుకోవడం ఎలా అనే అంశంపై ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించనున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్ను బుధవారం ప్రారంభించారు. స్థానిక మహతి ఆడిటోరియం నందు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత వారిలక్ష్యాలు చేరుకోవడం ఎలా అనే అంశంపై రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, హరిత ఐఏఎస్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు, బాలాజీ నర్సింగ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత డాక్టర్ వై ప్రవీణ్, డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి మరియు ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేసి యువతకు ఈ శిక్షణ ఎంత అవసరమో వివరించారు. యువత గొప్పగా చదువుతున్నారు. కానీ ఉద్యోగ ఉపాధి రంగాలలో వెనుకబడుతున్నారు, దాని కోసమే మన ఇంపాక్ట్ శ్రీ గంపా నాగేశ్వర్ రావు సారధ్యంలో తిరుపతి మహతి సభామందిరంలో వేల మంది విద్యార్థులకు యువతకు శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ ఇంటర్వ్యూ ఎలా ఎదుర్కోవాలో తెలియచేసారు. శ్రీ శ్రీ భోదామయానంద స్వామి వారు భారతీయ సంస్కృతి వైభవన్నీ వేవేకానందులవారి విజయ పరంపరను ఆవిష్కరించారు.సినీ నటుడు కె .వి.ప్రదీప్ స్వీయ శక్తి సంపన్నతల గురించి అవగాహన కల్పించారు.ఇంపాక్ట్ ఫౌండరు గంపా నాగేశ్వర్ రావు విద్యార్థులకు విజయ మార్గాలను తెలియచేసారు. వుయ్ సూపర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి తహసున్నిసా భేగాం సుమారు 2000 మందికి ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంపాక్ట్ డైరెక్టర్స్, డాక్టర్. శ్రీధర్ విట్టలం, నడ్డి నారాయణ, ముని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇంపాక్ట్ కుటుంబం నుండి కరీంనగర్ వాళ్ళు, విజయవాడ, విశాఖపట్నం, అనంతపురం తదితరప్రాంతాలవారుపాల్గొన్నారు.


## పోరాటపటిమతో విజయం సాధించిన ముంగిలిపట్టు గ్రామస్తులు



చంద్రగిరి, ఆగస్టు 9, మనం న్యూస్ : మండల పరిధిలోని ముంగిలిపట్టు గ్రామంలో 2018సంలో అప్పటి సర్పంచ్ ధనలక్ష్మి హయాంలో పంచాయతీ తీర్మానంతో ఆసుపత్రికి 3 సెంటు భూమి కేటాయించారు. శిధిలావస్థలో ఉన్న కట్టడాన్ని కూల్చివేసి, తన సమీప బంధువుల పేతరుతో పట్టా తీసుకున్నారు. ఆ స్థలంలో రేకుల షెడ్డుతో పశువుల పాక వేసుకున్నారు. సదురు స్థలం ఆసుపత్రికి చెందిందని గ్రామస్తులు పోరాటపటిమతో నాటి తహశీల్దార్కు మొర పెట్టుకోగా ఆ స్థలం పటాటను రద్దు చేశారు. అయితే పట్టా రద్దు చేయడంపై కోర్టును ఆశ్రయించారు. కోర్టు వారు ఆ స్థలం ఆసుపత్రికి చెందిందని తీర్పు ఇవ్వడం గ్రామస్తులకు ఊరట కలిగింది. తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో రమేష్ బాబు, సీఐ రాజశేఖర్ ముంగిలిపట్టు గ్రామానికి చేరుకుని, ఆసుపత్రి స్థలాన్ని ఆక్రమించుకున్న ధనలక్ష్మి బంధువు ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డును తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. పట్టాదారుకు ప్రత్యామ్నాయంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పోరాట పటిమతో విజయం సాధించిన గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సులోచన, వీఆర్వో దినేష్, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## శ్రీ మురళీకృష్ణ దేవస్థానంలో సుబ్రహ్మణ్యం స్వామికి ప్రత్యేక పూజలు

- ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆడికృత్తిక మొక్కులు



చంద్రగిరి, ఆగస్టు 9, మనం న్యూస్ : చంద్రగిరిలోని శ్యామలాంబ సమేత మల్లేశ్వరాలయం మరియు శ్రీ మురళీకృష్ణ దేవ స్థానంలో ఆడికృతిక సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో సుబ్రమణ్యం స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం స్థానిక కొత్తపేట ద్వారక నగర్లో ఉండే శ్రీ మురళీకృష్ణ దేవాలయంలో సుబ్రమణ్య స్వామివారికి ఆడికృతిక సందర్భంగా స్వామివారికి ఉదయం 7 గంలకు సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకం గావించి, భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 11 గంటలకు అర్చకులు మణికంఠ శర్మ పర్యవేక్షణలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామివారికి కళ్యాణం జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి విగ్రహ మూర్తులను పడికావలికి తీసుకొని వచ్చి, నెమలి వాహనంపై ప్రతిష్ఠించి, వివిధ రకాల సుగంధ పరిమళ పుష్పాలు, ఆభరణాలతో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యం స్వామివారిని అలంకరించి, ధూప దీప నైవేద్యాలతో సమర్పించి, బ్యాండు, మంగళ వాయిద్యాలు నడుమ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని పట్టణ పట్టణ పురవీధుల్లో ఊరేగుతూ, భక్తుల కోరికలు నెరవేరుస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలు నెల్లూరు వేణుగోపాల్ కుటుంబ సభ్యులు, తనయుడు జీకే ఎమర్జెన్సీ హాస్పిటల్ డాక్టర్ చిరంజీవికు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ క్రమంలో పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తర భారతీయుల కోసం శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం



తిరుపతి, ఆగస్టు 9. మనం న్యూస్ : ఝులారియా పీఠం తిరుపతిలో నిర్వహించిన మహాలక్ష్మి మహాయాగం సందర్భంగా శ్రీ ఘన్నాయామాచార్యజీ మహారాజ్ ఆధ్వర్యంలో దేవదేవుడి కళ్యాణోత్సవాలు ఘనంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి నగరంలోని కొర్లగుంటలో డిబిఆర్ హాస్పిటల్ రోడ్ శ్రీ కన్వెన్షన్ ఎదురుగా పురుషోత్తం మాస్ మహోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థం ఝులారియా పీఠం యొక్క ప్రస్తుత గురువు, జగద్గురు రామానుజాచార్య శ్రీ ఝులియపీఠాదపతి 1008 స్వామీజీ శ్రీ ఘన్నాయామాచార్యజీ మహారాజ్ ఆధ్వర్యంలో 225 కుండల మహాలక్ష్మి మహాయాగం 3వ తేదీ ప్రారంభమై 8 నా పూర్ణాహుతితో పరిపూర్తైనది. భక్తుల కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల వైభవంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి టీటీడీ కార్యనిర్వాహ అధికారి ధర్మారెడ్డి హాజరయ్యారు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. దేవదేవుడి కళ్యాణోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు ఝులారియా పీఠం అందజేశారు.

### 11 లక్షలు విరాళం...

తిరుమల తిరుపతి దేవస్థానమునకు ఝులారియా పీఠం తరపున ఘన్నాయామాచార్యజీ మహారాజ్ 11 లక్షలను తిరుమల తిరుపతి కార్య నిర్వాహకధికారి ధర్మారెడ్డికి అందజేశారు.అయోధ్యలో 2026లో

### మహాలక్ష్మీ మహాయాగం...

అయోధ్యలో 2026 లో మహాలక్ష్మి మహా యాగం పురుషోత్తం మాస్ ఝులారియా పీఠం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి మహా యాగం కోఆర్డినేటర్ శ్రీ కుప్పాల గిరిధర్ కుమార్, శ్రీ శ్రీధర్ మహోత్సవ కమిటీ ముఖ్యులు నవీన్ మహేశ్వర, వేణుగోపాల్ సుబాద్ కాకని మధుసూదన్ ఇమ్మని కొస్త బీన్ సంజయ్ మదాన్ని సంజయ్ మదని పాల్గొన్నారు.

## తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి టిటిడి సారె



తిరుమల, ఆగస్టు 9, మనం న్యూస్: తిరుత్తణి శ్రీ వళ్ళీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామివారికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి తరపున పట్టు వస్త్రాలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి బుధవారం సమర్పించారు. టీటీడీ ఆధికారులకు తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి ఆలయ ఛైర్మన్ శ్రీ శ్రీధరన్, ఈవో విజయా, ఇతర ఆధికారులు ఘన స్వాగతం పలికి పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. కాగా భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ సుబ్రహ్మణ్య క్షేత్రాలలో తిరుత్తణి అత్యంత ప్రముఖమైనది. ఈ పుణ్యక్షేత్రంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి తన ఇరువురు దేవేరులలో ఒకరైన శ్రీ వళ్ళీని పరిణయం ఆడినట్లు పురాణ ప్రశస్త్యం. టిటిడి 2006 నుండి ఆడికృత్తికను పురస్కరించుకుని శ్రీ సుబ్రమణ్యస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడం ఆచారంగా వస్తుంది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పారుపత్తేదార్ తులసి ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చారిత్రక ప్రాశస్త్యం....

తిరుపతి పుణ్యక్షేత్రం నుండి సుమారు 50 కి.మీ. దూరంలో తమిళనాడు రాష్ట్రంలో వెలసివున్న ఈ దివ్యక్షేత్రం తమిళులు అత్యంత భక్తి పూర్వకంగా స్తుతించే 'ఆరుపడైవీడు'లో ఒక్కటి. సురపద్ముడనే అసు రుని సంహరించి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఇక్కడ తన ఉభయదేవేరులైన శ్రీవళ్ళీ, దేవయాని అమ్మవార్ల సమేతంగా తనికేశన్గా వెలసి భక్తులచే పూజలు అందుకొంటున్నారు. ఈ క్షేత్ర ప్రాశస్త్యంలో మరొక ముఖ్యమైన చారిత్రక నేపథ్యానికి వస్తే ఇక్కడ వెలసి వున్న పుష్కరిణిలో (నంది నది) సర్పరాజు వాసుకి స్నానం ఆచరించి సముద్ర మధనం సమయంలో మందర పర్వతానికి తనను తాడుగా ఉపయోగించి దేవాసురులు అమృతం కోసం చిలుకుతున్నప్పుడు ఏర్పడిన గాయాల నుండి ఉపశమనం పొందాడు. ఈ ఆలయంలో నిర్వహించే అనేక ఉత్సవాలలో ఆడి కృత్తిక అత్యంత ప్రముఖమైనది. ఈ సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూలతో అలంకరించిన కావడులను ఎత్తుకు వెళ్ళి మొక్కుబడలు చెల్లించడం విశేషం.

# ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ

- 2024 సర్వే ఇప్పటి వరకు 70 శాతం పూర్తి
- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



తిరుపతి, ఆగస్టు 9, మనం న్యూస్: ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ– 2024 తయారు చేసేవిధంగా బి ఎల్ ఓలకు పలుమార్లు శిక్షణ ఇచ్చామని జిల్లాలో ఇప్పటి వరకు 70 శాతం గృహాల సర్వే పూర్తి చేసామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి కె బాలజీ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 పై రాజకీయ పార్టీల ప్రతినిదుల 3 వసమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిదులు ఈ ఆర్వోలతో, ఏఈఆర్వోలతో, ఎలక్షన్ డిటీలతో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డి ఆర్ఓ కోదండరామిరెడ్డి తో కలసి సర్వే పై వివరించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమావేశంలో మీరు కోరే అంశాలు రికార్డు చేసి పరిశీలించి వివరించడం జరుగుతున్నదని అన్నారు. బి. ఎల్.ఎ.లు బిఎల్ఓలతో సమన్వయంతో ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహణ జరిగేలా సహకరించాలని నేటి వరకు 70 శాతం గృహాల సర్వే పూర్తిచేసామని ఈ నెల 21 లోపు మిగిలినవి కూడా పూర్తి చేయడం జరుగుతుందని గత సమావేశాల్లో మీరు సూచించిన వాటికి సమాధానాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కమిషన్ బిఎల్ఓ యాప్ ద్వారా , క్షేత్రస్థాయిలో 49,016 వివిధ రకాల ఫారంలు సేకరించామని తెలిపారు. పార్టీల ప్రతినిధులు చంద్రగిరి నియోజక వర్గంలో సర్వే బి ఎల్ ఓ లు యాత్ర పనుల్లో నిమగ్నమై ఆలస్యంగా నిర్వహిస్తున్నారని , డూప్లికేట్ ఓట్ల తొలగింపు చేయాలని సూచించగా జేసి వివరిస్తూ ఎన్నిపనులున్నా ఎన్నికల విధులు పూర్తీ చేయాల్సి ఉంటుందని మరోసారి బిఎల్ఓలను హెచ్చరించి సర్వే పోర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమీక్షలో పార్టీల ప్రతినిధులు వైఎస్ఆర్సిపి చంద్రశేఖర్ , తెలుగుదేశం సుధా రెడ్డి, ఐఎన్సి చింతామోహన్, ఈఆర్వోలు గూడూరు –కిరణ్ కుమార్, వెంకటగిరి –కోదండరామిరెడ్డి, శ్రీకాళహస్తి– రామారావు, ఏ ఈ ఆర్వోలు వెంకటరమణ, శిరీషా , ఎన్నికల తహసిల్దార్ సురేష్, డిప్యూటీ తాసిల్దారులు కిరణ్మయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన నా భూమి నా దేశం కార్యక్రమం

- 75 సంవత్సరాల స్వాతంత్ర స్ఫూర్తిని చాటుదాం జడ్పిటిసి, ఎంపీపీ



శాంతిపురం, ఆగస్టు 9, మనం న్యూస్: 76 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో దేశం మొత్తం సంబరాలను నిర్వహిస్తోంది అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంఆజాదీకా అ మృత్ మహోత్సవ్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా మన దేశ స్ఫూర్తిని చాటుతూ నా దేశం నా భూమి సైనిక స్ఫూర్తిని చాటుతూ వీరులకు వందనం పర్యావరణ స్ఫూర్తిని చాటేందుకు నేలతల్లికి వందనం లాంటి కార్యక్రమాలు ని ర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని అబకలదొడ్డి గ్రామ పంచాయతీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో జడ్పి టిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, ఎంపీడీవో ఏఎస్ హేమామాలినిలు సంయుక్తంగా కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు ఎంపీడీవో ఏఎస్ హేమామాలిని అబకలదొడ్డి సచివాలయ కేం ద్రం వద్ద ఏర్పాటుచేసిన నా భూమి నా దేశం విజయ స్థూపంకు పూజ చేసి అధికారులు నేతలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నేతలు అధికారులతో సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధహస్తాల నుంచి భారతదేశం స్వాతంత్రాన్ని పొందిన తర్వాత మనం స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామని అంతకుమునుపు స్వరాజ్య స్థాపన కోసం ఎందరో వీరులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని తెలిపారు. ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి మాట్లాడుతూ 76 సంవత్సరాలు కావస్తున్న ఈ సందర్భంగా భారత దేశం ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో ఎదుగుతూ ప్రపంచ దేశాలకు ధీటుగా తన ఉనికిని చాటుతోందన్నారు. అంతరిక్ష స్థాయిలో దిగ్విజయాలను అందుకుంటూ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టీవీ పట్టాభి, అబకలదొడ్డి గ్రామ సర్పంచ్ చౌడమ్మ చిన్నప్ప, తుమ్మిశి సర్పంచ్ చెంగమ రాజు, స్థానిక ఐటిఐ ప్రిన్సిపల్ జి నాగేష్, ఎంకె పురం ఎస్ఎంసి అధ్యక్షుడు బాబు రెడ్డి (లోకేష్), అధికారులు అబకలదొడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం,వెల్ఫేర్ అసిస్టెంట్ ఆరిఫ్, ఉపాధి హామీ ఎపిఓ అనిల్, గ్రామ సచివాలయ సిబ్బంది జయ ప్రకాష్, నీరజ, సహదేవ, చక్రియమ్మ ,చందనప్రియ, షణ్ముగం మునిరత్నం, ఉపాధి హామీ సిబ్బంది,వాలంటీర్లు, నేతలు, ఐటిఐ విద్యార్థులు, పాల్గొన్నారు.

## మొలకలచెరువు టమాట మండీలో యూపీ కూలిపై దాడి

- తీవ్రంగా గాయపడిన యువకుడు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 9, మనం న్యూస్ : బతుకుతెరువు కోసం కూలి పనులు చేసుకునేందుకు వచ్చిన ఉత్తరప్రదేశ్ కూలీ పై టమాట యజమాని లారీలకు త్వరగా టమేటా క్రెట్లను లోడ్ చేయలేదన్న కోపంతో క్రెట్లతో కొట్టి పైచాసిక దాడికి పాల్పడ్డ అమానుష ఘటన బుధవారం సాయంత్రం మొలకలచెరువులో చోటుచేసుకుంది. దాడిలో గాయపడిన బాధితుడు మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలావున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి కొందరు యువకులు వచ్చి ములకలచెరువులో వుంటున్నారు. వీరిలో కొందరు స్థానిక కేఎన్ టమాటా మండీలో కూలి పనులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్ కు చెందిన రుస్తబ్ సింగ్ కుమారుడు రవిసింగ్ (23) కేఎన్ టమాటా మండిలో పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం మండిలోని టమాటా క్రెట్లను లారికీ త్వరగాలోడు చేయడంలేదన్న కోపంతో యజమాని క్రెట్లతో కొట్టి అమానుష దాడికి పాల్పడ్డాడు.. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో గమనించిన స్థానికులు 108 వాహనములో బాధితున్ని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడి కోలుకుంటున్నాడు. ఘటనపై ములకలచెరువు పోలీసులకు మదనపల్లి జిల్లా ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులు సమాచారం అందించగా కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలిపారు.

## హరోం హర నామస్మరణలతో మార్మోగిన విజ్ఞాన గిరి

- శ్రీ కుమారస్వామికి కావిళ్లతో మొక్కులు తీర్చుకున్న భక్తులు
- అంగరంగ వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం



శ్రీకాళహస్తి, ఆగస్టు 9, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తుల హరోం హర నామస్మరణలతో శ్రీ వళ్ళిదేవసేన సమేత శ్రీ కుమారస్వామి వెలసిన విజ్ఞానగిరి మార్రోగింది. భక్తులు పసుపు వస్త్రాలు ధరించి భుజాల మీద కావళ్ళు పెట్టుకుని కుమారస్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. నారద పుష్కరణిలో భక్తులు తలనిలాలు సమర్పించుకున్నారు. భక్తులకు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు అన్నదానం, పానకంను అందించారు. పట్టణం నుంచే కాకుండా పరిసర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాలక మండల సభ్యులు. ఆలయ అధికారులు ఏర్పాట్లను చేశారు. ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. నారద పుష్కరణలో తలనీలాలు సమర్పించేందుకు. స్నాన ఘట్టాలను ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 150 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను డిఎస్పి భీమారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు చేపట్టినట్లు పాలకమండలి చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు తెలిపారు.శ్రీ కుమారస్వామికి అడికృతిక సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు,పూజలు చేశారు. శ్రీ కుమారస్వామిని వాహనంపై అధిష్టింపజేసి పురవీధుల్లో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాలకమండలి సభ్యులు,ఆలయ ఏఈఓ లోకేష్ రెడ్డి. ఏఇ వేణుగోపాల్. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# గతుకుల రోడ్డుకు అతుకులు కూడా వేయలేని ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా

మహానంది, ఆగస్టు 9, మనం న్యూస్: అత్యంత మహిమాన్విత పుణ్యక్షేత్రమైన మహానంది పుణ్యక్షే త్రానికి మూడు కిలోమీటర్ల రోడ్డు వేయలేక పోవడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేటు అని టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీశైలనియోజక వర్గంలోని మహానంది మండలంలో అద్వాన్నంగా ఉన్న ప్రధాన రహదారులను మండల స్థాయి నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలించారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు మహానంది పుణ్యక్షేత్రానికి వస్తుంటాయన్నారు. వాహనాల ద్వారా ఆలయానికి ఆదాయం వున్నా వాటికి విముక్తి కలగటం లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. పాలేరు వాగు వంతెన నిర్మాణం మహానంది వ్యవసాయ కళాశాల రోడ్డు తదితర వాటిని పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు. మహానంది బోయిలకుంట్ల రోడ్డు నిర్మాణ కోసం తెలుగుదేశం ప్రభుత్వం 6 కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు.ప్రభుత్వాలు మారడంతో వ్యవసాయ కళాశాల నుండి మహానంది వరకు దాదాపు 3 కిలోమీటర్లు మధ్యలో ఆగిపోయాయని తెలిపారు. అదేసమయంలో బ్రిడ్జి నిర్మించ డానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గుంతల రోడ్లకు ఎలాంటి పరమతులు లేదా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. మహానంది బోయిలకుంట్ల రహదారిలోని మహానంది సమీపంలో పాలేరు వాగు వంతెనపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి కూడా వైయస్సార్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మండలంలోని గాజులపల్లె షాదికాన నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో బీజం పడిన నేటికి కూడా దానికి నిధులు కేటాయించి పూర్తి చేయక పోవడం బాధాకరమన్నారు. ఎదురు ప్రశ్నిస్తే కేసులు బనాయించడం తప్ప ఎలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని విమర్శించారు. దాత నందిని ఏర్పాటు చేస్తే తానే అభివద్ధి చేసినట్లు సొంత డబ్బాలు కొట్టుకోవడం హాస్య స్పదమన్నారు. దాదాపు 88 లక్షలతో కొనేర్ల మరమ్మతులు చేపట్టడం వారి ఆదాయాన్ని పంచుకునేందుకేనని తెలిపారు. పురాతన భుదేవయ్య సత్రం అర్ధరాత్రి కూల్చడం ఏమిటని ప్రశ్నించారు. త్వరలో దేవాదాయశాఖ కమీషనర్ ను కలిసి వివరిస్తామని తెలిపారు. ఎక్కడ అభివద్ధి లేదన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు సమన్వయ కర్త బన్నూరు రామలింగారెడ్డి, తమ్మడపల్లె జనార్దన్ రెడ్డి, మహానంది మాజీ దేవస్థానం చైర్మన్ పాణ్యం ప్రసాదరావు,గాజులపల్లి ఆర్ ఎస్ సర్పంచ్ అస్లాం బాషా,కంచర్ల సత్యనారాయణ, గడ్డం నాగ పుల్లయ్య, మారెడ్డి సుబ్రమణ్యం, వేమూరి కేశాలు, గాజులపల్లి ఆర్ఎస్ శీనుగోపవరం మాజి సర్పంచ్ చింతం రాముడు యాదవ్, రాముడు, అబ్బీపురం మాజీ ఎంపిటిసి దస్తగిరి, మరియు మండలంలోని ఇతర గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



చిప్పగిరి, ఆగస్టు 9, మనం న్యూస్: క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తాము పాల్గొనే క్రీడల్లో గెలుపోవటములను సమానంగా స్వీకరించాలని చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమలింగప్ప, మల్లయ్య విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణలో జరుగుతున్న స్వాతంత్ర దినోత్సవ ఆటల పోటీల సందర్భంగా జరిగిన కబడ్డీ ఫైనల్ పోటీల క్రీడాకారులను వారు పరిచయం చేసుకుని మాట్లాడారు. క్రమశిక్షణతో ప్రతి రోజు సాధన చేస్తూ క్రీడల్లో రాణిస్తే ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. వారం రోజులపాటు జరగనున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలను విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి. ఈ .టి మహమ్మద్ భాషా పాల్గొన్నారు.

**విజేతలు వీరే :**

1.కబడ్డీ సీనియర్ బాలికల విభాగంలో రక్షిత జట్టు..లక్ష్మీ జట్టు పై 24-19 పాయింట్ల తేడాతో గెలుపొంది ట్రోఫీ సాధించింది.

2. సీనియర్ బాలుర విభాగంలో శ్రీకాంత్ జట్టు ..అజయ్ జట్టు పై 26-6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

3. జూనియర్ బాలికల విభాగంలో లలిత జట్టు.. భార్గవి జట్టు పై 25-18 పాయింట్ల తేడాతో గెలుపొందింది.

4.బాలుర విభాగంలో లాలూ సామి జట్టు..సాగర్ జట్టు పై 16-8 పాయింట్ల తేడాతో గెలుపొందింది ట్రోఫీ సాధించింది.

## వైయస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా

- జిల్లాలో 1076 మందికి 8.61 కోట్లు పంపిణీ



కర్నూలు, ఆగస్టు 9, మనం బ్యూరో: వైయస్సార్ కళ్యాణమస్తు వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం కింద కర్నూలు జిల్లాలో 10 76 మందికి 8.61 కోటి రూపాయల ఆర్థిక సహాయం లభించనుంది వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని ఆడపిల్లలకు ఆర్థిక సాయం ద్వారా వారికి అండగా నిలుస్తూ ఏప్రిల్ నుండి జూన్ 2023 త్రైమాసికంలో నూతనంగా వివాహం చేసుకున్న అర్హులైన 18,883 మంది లబ్ధిదారులకు రూ.141.60 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయు కార్యక్రమాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి, డిఆర్డిఎ పిడి నాగశివలీల, లబ్దిదారులు తదితరులు పాలొ న్నారు. కర్నూలు జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా 1076 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయంగా రూ.8.61 కోట్లు లబ్ది చేకూరి ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సజన తెలిపారు. దీంతో ఆయా కుటుంబాలు హర్షాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు

## నా భూమి - నా దేశం కార్యక్రమాలను నిర్వహించండి

కర్నూలు, ఆగస్టు 09, మనం న్యూస్ : ఆజాదీకా అమత్ మెత్సవాల్లో భాగంగా ఆగస్టు 9 నుంచి 25 వరకు నిర్వహించనున్న ''నా భూమి-నా దేశం'' ''నేల తల్లి కి నమస్కారం-వీరులకు వందనం'' కార్యక్రమాన్ని నిర్వహణ కు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 9 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయతీలో, మునిసిపాలిటీల్లో , 16 నుంచి 20 వరకు నియోజకవర్గస్థాయిలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రతి పంచాయతీలో 75 మొక్కల చొప్పున నాటాలని సూచించారు. ప్రధాని, ముఖ్యమంత్రి సందేశాలు, అమరవీరులు, సైనికులు, విశ్రాంత సైనికుల పేర్లతో శిలా ఫలకం ఏర్పాటు, ప్రతిజ్ఞ, సెల్ఫీల అప్ లోడింగ్, నేల తల్లికి వందనం,వీరులకు వందనం, ఫోటోలు అప్ లోడింగ్,జెండా ఎగుర వేయడం,వందన సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆగస్ట్ 16 నుండి 25 వరకు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు.. టెలి కాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి వెంకట నారాయణ, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రహ్మణ్యం,సర్వ శిక్ష అభియాన్ వేణుగోపాల్, సిపిఓ ఆప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- చివరి దశకు వచ్చిన ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను వచ్చే సోమవారం లోపు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి సృజన

కర్నూలు, ఆగస్టు 9 మనం బ్యూరో : ఆప్షన్ 3 కింద నిర్మిస్తున్న ఇళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం హౌసింగ్, ఉపాధి హామీ, నాడు నేడు తదితర పథకాల అమలుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆప్షన్ 3 కింద కొన్ని లేఔట్లలో ఇళ్ళ నిర్మాణాలు నెమ్మదిగా జరుగుతున్నాయని, వాటిని వేగవంతం చేయా లని కలెక్టర్ ఆదేశించారు. గత వారం ప్రోగ్రెస్ లో జీరో ఉన్న సచివా లయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమీక్ష చేశారా అని ఆదోని, ఆలూరు, ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష చేశామని, ప్రోగ్రెస్ చూపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపిడిఓలు వివరించారు. ఆయా సచివాలయాల పరిధిలో పురోగతి జీరో ఉండ డానికి వీల్లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రాధాన్యత భవనాలకు సంబం ధించి చివరి వచ్చిన భవనాలు 160 దాకా ఉన్నాయని వాటిని వచ్చే సోమవారం లో పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్ అధికారులను ఆదేశించారు. అనుకున్న లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని, లక్ష్యసాధనలో వెనుకబడితే సంబంధిత ఏఈలు వివరణ ఇవ్వాల న్నారు.. ఉపాధి హామీలో భాగంగా హార్టికల్చర్ ప్లాంటేషన్ ను వేగవం తం చేయాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు. గత వారంలో ఎంత ప్లాంటేషన్ జరిగింది, ఈ వారం ఎంత జరిగింది వివరాలతో నివేదికను తనకు పంపాలని కలెక్టర్ డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డికి సూచించారు..నాడు నేడు కింద పాఠశాలల్లో మేజర్, మైనర్ పనులను రేపటిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జరిగిన పనుల ఫోటోలను అప్లోడ్ చేయాల్సిందిగా ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్, కోడుమూరు, తుగ్గలి ఎంపిడిఓ లకు సూచించారు. విద్యాశాఖకు సంబంధించి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వేను వాలంటీర్లు తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని, ఆ మేరకు వాలంటీర్లను సెన్సిటైజ్ చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు కలెక్టర్ సూచించారు.

## ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

- మూడు వేల పసిగుండెలకు ప్రాణం పోసిన మహోన్నతుడు అతడు



ఎమ్మిగనూరు, ఆగస్టు 9, మనం న్యూస్: పట్టణంలోని స్థానిక శివ థియేటర్ నందు బుధవారం మహేష్ బాబు 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన థియేటర్ యజమాని వంశీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అతిథిలను శాలువా కప్పి పూలమాల లతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన టెక్నాలజీ 4%ఖ% ప్రింట్ ద్వారా బిజినెస్ మాన్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు చేయించి వారి ప్రాణాలు కాపాడి మానవత్వాన్ని చాటుకున్న మెన్నతమైన వ్యక్తి ఎవరైన వున్నారు అంటే అది మహేష్ బాబు గారేనని గొప్పగా చెప్పగల మన్నారు. ప్రతి మూవీలో సామాజిక సేవను చర్చించే స్టార్ హీరోగా ఎదిగారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు గ్రామాలను దత్తత తీసుకొని అభివద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానుల అధ్యక్షుడు వహాబ్, ఆనంద్, శ్రీనివాసులు, మధు, గిరీష్, సుమేద్, తారక్, శివ, అరుణ్, నరసింహులు, అంజి, యాదగిరి, మల్లి పాల్గొన్నారు.

## పత్తికొండకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

పత్తికొండ ఆగస్ట్ 9(మనం న్యూస్) : పత్తికొండ పట్టణంలో సమగ్ర అభివద్ధి చేయాలని పట్టణ సిపిఎం నాయకులు పత్తికొండ తాసిల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇందులో డిమాండ్స్ గతంలో వైయస్సార్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారంగా పత్తికొండ నందు టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి పత్తికొండ పట్టణంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి హంద్రీనీవా కాలువకు వెంటనే నీళ్లను వదలాలి హంద్రీనీవా కాలువ నుంచి పిల్ల కాలువలను వెంటనే ఏర్పాటు చేయాలి పత్తికొండ పట్టణంలోని వార్డు 6, 7, 11, 12 లలో ఉన్న త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం మార్గం ఏర్పాటు చేయాలి. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దస్తగిరి, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్ , రైతు సంఘం నాయకులు బ్రహ్మయ్య నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

- డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి
- నన్నూరు జడ్పీ హైస్కూల్లో ఘనంగా ఆజాదీకా అమత్ మెత్సవం

ఓర్వకల్లు, ఆగస్టు 09, (మనం న్యూస్): భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించి, జీవనం కల్పించేందుకు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డ్వామా పథక సంచాలకులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాదీకా అమత్ మెత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా ''నా భూమి-నా దేశం'' అనే కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ పథకం భాగస్వామ్యంతో మొక్కలు నాటారు. నేల తల్లికి నమస్కారం చేస్తూ, అమరవీరులకు వందనం తెలుపుతూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ పతకాన్ని ఎగరవేసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిడి అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ప్రణీష్ కుమార్ లు మాట్లాడారు. భూమాత ఆవశ్యకత, మొక్కల పెంపకం ప్రాధాన్యత గురించి వివరించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను గుర్తు చేసుకోన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ప్రతిక్షణం మాతభూమి కోసం జీవించడమే స్వాతంత్ర సమరయోధులకు మనం అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన్న, గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య, ఏఈ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఫాతిమాభీ, ఏపిడి లక్ష్మన్న, కోర్సు డైరెక్టర్ నాగ ఎర్రమల, ఏపీవో కుమార సాయినాథ్, ఈసీ మధు కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్ఎ రామకష్ణ, పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చిరంజీవిని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదు



ఎమ్మిగనూరు, ఆగస్టు 9, మనం న్యూస్: పట్టణంలోని తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి అధ్యక్షులు రాహుల్ సాగర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ సాగర్, మాట్లాడుతూ వాల్తేరు వీరయ్య రెండు వందల రోజు ఫంక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి గారు వాస్తవ పరిస్థితుల గురించి మాట్లాడితే వైసిపి పార్టీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం సరికదు అని ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కారం గురించి మాట్లాడాల్సింది పోయి చిరంజీవి గారిపైనా మెగా ఫ్యామిలీ పై మాట్లాడడం సరి కాదని అన్నారు. వైసీపీ నాయకులు వాళ్ల వ్యవహార శైలిని మార్చుకొని ప్రజా సమస్యల పరిష్కారంపైనా మరి ముఖ్యంగా ఆంధ్రరాష్టానికి ప్రత్యేక దెా పోలవరం లాంటి అంశాలపై దిష్టి సారించాలని అన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి


- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ ఆగష్టు 9(మనం న్యూస్) : రైతులు ప్రకతి వ్యవసాయం వైపు దష్టి సారించాలి అని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు చెందిన పత్తికొండ నియోజకవర్గం పరిధిలో 369 మంది రైతులకు 3 కోట్ల 69 లక్షల రూపాయలు విలువ చేసే విత్తన కిట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ప్రభుత్వం ఉచితంగా ఒక్కొక్క రైతుకు పదివేల రూపాయలు విలువ చేసే విత్తన కిట్లను పంపిణీ చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్ షా వలి స్వామి జార్తులు

మహానంది, ఆగస్టు 09,మనంన్యూస్ : మహానంది మండలం బసాపురం గ్రామంలో లాల్ షా వలి స్వామి జార్తుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో లాల్ షా వలి స్వామివారికి ప్రత్యేక ఫాతెహాలు, గంధాన్ని సమర్పించారు.మొహరం పండుగ ముగిసిన పదకొండు రోజులకు మౌలాలి స్వామి జార్తులు వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు.అందులో భాగంగా మంగళవారం రాత్రి భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించుకున్నారు. రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు స్థానికులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ జార్తులలో ఎన్నో సంవత్సరాలుగా ఒక వింత ఆచారం చోటుచేసుకుంది.గత సంవత్సరం భూమిలో పాతిపెట్టిన కొబ్బరికాయను, ఈ సంవత్సరం తీసి , అదే స్థానంలో మరొక కొత్త కొబ్బరికాయను పెట్టడం జరుగుతుంది. సంవత్సరం గడిచిన కూడా కొబ్బరికాయ అలాగే ఉండటం స్వామి వారి మహత్యము అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సన్నివేశం చూడ్డానికి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని వీక్షించడం జరుగుతుంది. లాల్ షా వలి స్వామి పీరు ఊరేగింపులో భక్తులు,ప్రజలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## యువతకు భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ అజెండా

ఆదోని ఆగస్టు 9 మనం న్యూస్ : దేశంలో యువతకు భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ అజెండాగా మలుచుకుందని ఇండియా యూత్ కాంగ్రెస్ (ఐవైసీ) జిల్లా నాయకులు శ్రీనిత్ ఉన్నారు. బుధవారం ఐవైసీ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనిత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ, నాణ్యత, సమానత్వం వంటి విలువలతో కూడిన బాధ్యతాయుతమైన పౌరులుగా నాయకులుగా తీర్చిదిద్దాలని ఆనాడు ఐవైసి ఆవిర్భవించిందని తెలియజేశారు. దేశంలో 40 లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్న, విద్యావంతులను నిరుద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ కార్పొరేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ పెత్తందారులకు కొమ్ము కాస్తుందని బిజెపి విధానాల పట్ల ఘాటుగా విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వాన్ని వైద్యులు గాలిచాల్సిన బాధ్యత భారతీయులందరిపై ఉందని సూచించారు. పేద,బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, రామానాయుడు, రవి, అర్జున్ తదితరులున్నారు.

## బీఎల్ఓలను భాగస్వాములను చేయాలి

● రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సూచన



నంద్యాల, ఆగస్టు 09, మనం న్యూస్ : ఈనెల 21వ తేదీ వరకు ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన జరుగుతుందని బి ఎల్ ఏ లను భాగస్వామ్యం చేసి తప్పులు లేని పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, బిజెపి తరపున ఎం. గంగాధర్, సిపిఐ పార్టీ తరపున ఎన్ రంగనాయుడు, సిపిఐఎం ప్రతినిధి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున నరేంద్ర కుమార్, వైయస్సార్ సిపి పార్టీ తరపున అనిల్ అమతరాజ్, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21 వ తేదీ వరకు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఓట్లు వేరువేరు పోలింగ్ స్టేషన్లో ఉండకుండా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఈఆర్వోలను ఆదేశించారు. డూప్లికేట్ ఓటర్లను సుమోటోగా కాకుండా ఫామ్ 7 ద్వారా తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓటర్లు చనిపోయిన ఓటర్లపై సంబంధిత ఈఆర్వోలు సర్టిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంద న్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైందని ఏమాత్రం లోపాలున్న సంబంధిత ఈఆర్ఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న ఇంటింటి సర్వే ను నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆయన ఆదేశించారు. నందికొట్కూర్, శ్రీశైలం, ఆళ్లగడ్డ నియోజక వర్గాలలో చెంచుగూడెం లలో దాదాపు 2000 మంది గిరిజన ఓటర్లు నమోదు కావాల్సిందని.... ఈ అంశంపై సంబంధిత వీఆర్వోలు ప్రత్యేక దష్టి సారించి ఓటరు జాబితాలో నమోదు నమోదు చేయడం తో పాటు సంబంధిత ధవపత్రాన్ని ఇవ్వాలని కలెక్టర్ సూచించారు..

## కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదాం




నందికొట్కూరు టౌన్, ఆగస్టు 09, (మనం న్యూస్): నందికొట్కూర్, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని దెబ్బతీసేలా అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడదామని వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు, బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యం లో సెంట్రల్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికివ్యాకాస జిల్లా సహాయ కార్యదర్శి పి పక్కిరి సాహెబ్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలను నాశనం చేసిందన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తుందన్నారు, లక్షల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు, కార్మిక శ్రమదోపిడి ఎట్టచాకిరి పునరావతం అయ్యేలా కార్మిక చట్టాలను సవరించి యజమాన్యాలకు ఊడిగం చేస్తుందన్నారు ,సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్సిల్ విధానం అమలు చేయాలన్నారు ,కార్మికులకు రక్షణ చట్టాలు యధావిదంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం విధానాలు మార్చుకొని ప్రజలు, కార్మికులు, రైతులు విధానాలకు ఆమోదయోగంగా పరిపాలన అందించాలన్నారు, ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకష్ణ, జి నాగ మణి, శివయ్య, నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు టి ఓబులేష్, సుజ్ఞానం తిరుపతయ్య, రైతు సంఘం నాయకులు ఏసన్న, రామకష్ణ, నాగన్న, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## హరోం హర..

● తనపల్లిలో ఘనంగా ఆడికృత్తిక వేడుకలు



తిరుపతి రూరల్, ఆగస్టు 9, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని పద్మగిరి పై వెలసిన బాలజ్ఞాన దండాయుధ పాణి స్వామి వారికి తిరుపతి రూరల్ మండల ఎంపీపీ, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. వేద ఆశీర్వచనం అందించారు. మోహిత్ రెడ్డి వెంట తనపల్లి సర్పంచ్ సునీత సుబ్రమణ్యం రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎంపీటీసీ రెడ్డయ్య, విజయసింహా రెడ్డి, వినోద్ రెడ్డి,హేమంత్, అవినాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ఏజెంట్లు బీఎల్ఓలతో ఇంటింటి సర్వేలో పాల్గొనండి

● జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి .సృజన

కర్నూలు, ఆగస్టు 9 మనం న్యూస్ : కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సజన గారు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఏజెంట్లు ఇంటింటి సర్వేలో పాల్గొన వలసిందిగా కోరినారు. బుధవారం సాయంకాలం జిల్లా ఎన్నికల అధికారి డా.జి సజన ా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పత్రిక లలో ప్రతికూల వార్తలు రావడం సహజం వాటిని ఆధారంగా చేసుకుని జరుగుతున్న తప్పులను సరిదిద్దుకోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రస్తుతము ఇంటింటి సర్వే 25% మాత్రమే జరిగిందని రాష్ట్రం మొత్తం ఇదేవిధంగా 25% ఉందని తెలిపారు. ఆదోని మరియు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంటింటి సర్వేలో ఒక్కొక్క ఇంట్లో అధికంగా ఓటర్లు ఉన్నట్టుగా తెలుస్తుంది. దీనికి కారణం ఒక ఇంటి నంబర్ లో వేరే వేరే నివాస గహాలు ఉంటాయి. వాటిలో ఎక్కువ మంది ఉండే అవకాశం ఉంటుంది. ఒకే ఇంటి నెంబర్ ఉండడం వల్ల ఆ ఇంటిలో ఉన్న కుటుంబాల ఓటర్లు ఎక్కువగా ఆగుపడతారు. దీనికిగాను రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బి.ఎల్.ఓ లు సర్వే చేస్తున్నప్పుడు ఆ ఇంటికి అదనముగా ఇంటి నెంబర్లు కేటాయించి సరి చేస్తారని తెలిపారు. ఈ విషయంపై ఈఆర్ఓ లకు, ఏఈఆర్ఓలకు మరియు బీఎల్ఓలకు సరి అయిన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున రాజకీయ పార్టీల ఏజెంట్లు బిఎల్ఓలతో ఇంటింటి సర్వేలో పాల్గొన్నట్లయితే జరుగుతున్న ప్రక్రియలో సందేహాలు తొలగిపోతాయని తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు ఒకే సారి 10 కంటే ఎక్కువ ఫారంలు ఓటర్లుగా చేర్చడానికి కానీ తొలగించడానికి కాని ఇవ్వటానికి వీలు లేదని తెలిపారు. ప్రక్రియ మొత్తానికి 30 ఫారాల కంటే ఎక్కువ ఇవ్వటానికి లేదని తెలిపారు. జిల్లాలో మరణించిన ఓటర్ల లిస్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి మరణ ధ్రువపత్రాలు లేదా పంచనామాలు ఆధారంగా చేసుకుని అన్ని రికార్డులు సమకూర్చుకొని మరణించిన వారి ఓట్లను తొలగిస్తామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా మొత్తంలో జరుగుతున్న ఇంటింటి సర్వేలో ఓటర్లుగా నమోదు చేయడం మరియు తొలగించడం వంటి విషయాలను ఆటోల నందు సౌండ్ సిస్టం ద్వారా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వర రావు, ఎలక్షన్స్ సెల్ సూపరింటెండ్ మురళి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సత్యనారాయణ గుప్తా, బీఎస్పి పార్టీ జిల్లా ఇన్చార్జి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తాం

● జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, ఆగస్టు 09 మనం న్యూస్ : అన్ని గూడెలలోని గిరిజనుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె. బాలా నాయక్, గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కె. రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి కే రవి నాయక్, వివిధ సంఘాల నాయకులు విక్రమ్ సింహ నాయక్, శంకర్ నాయక్, స్వామినాయక్, రవీంద్రనాయక్, జవహర్ నాయక్, శ్రీను నాయక్, గోపాల్, అశోక్ నాయక్, రామచంద్రుడు, సలోమీ, ఈశ్వర్, నారాయణమ్మ, నరసింహారావు, తోటరాముడు, రామ్ బాలాజీ నాయక్, డిఆర్ఓ పుల్లయ్య జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు, ఎటిడబ్ల్యుఓ హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కషి చేస్తామన్నారు. ఇటీవల కాలంలో శ్రీశైలంలో భారత రాష్ట్రపతి గిరిజనులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశలో చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే నెరవాడ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా రాష్ట్ర గవర్నర్ చెంచు విద్యార్థులతో ముచ్చటించి వారి బాగోగులు తీసుకొని చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. షెడ్యూల్ తెగల ప్రజల అభివద్ధికి సంబంధించి జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ తెగల ప్రజలకు ఆసక్తి ఉన్న రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ నిప్పించి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అభివద్ధి విషయాలలో అన్ని సంఘాలు ఏకమై కోఆర్డినేషన్ తోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. చదువుతోనే తలరాత మారుతుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనులు ఎంత బాగా చదివితే భవిష్యత్తు అంత బాగా మారుతుందన్నారు. బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, స్కూల్ కు రాని పిల్లలను గుర్తించి తిరిగి స్కూల్లలో చేర్పించాలని సంబందిత నాయకులను సూచించారు. ప్రభుత్వం స్కూల్లలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం ఒక మంచి ఉద్దేశమని దీన్ని సద్వినియోగం చేసుకొని ఇంగ్లీష్ మీడియంలో విద్యను అభ్యసించడం వల్ల పిల్లలు భవిష్యత్తులో ఎంతో పైకి ఎదిగే అవకాశం ఉందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల గిరిజన నాయకులు వివిధ అంశాలపై సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు జిల్లా కలెక్టరును శాలువాతో సన్మానించారు.




# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం





హోళగుంద, ఆగస్టు 09, మనం న్యూస్: మారుమూల మండలమైన హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు మరియు ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డి.ఎస్. బాషా ఆధ్వర్యంలో ఆలూరు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ మంగయ్య, చిన్న హేట సర్పంచ్ హేసన్ బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల మండలమైన శగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి, విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలందించినందుకు గాను ఉపాధ్యాయులకు కతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని, ఏ ప్రాంతా నికి బదిలీ అయినా ఇలాగే సేవలందించి విద్యార్థులకు తోడ్పాటు గా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఉపాధ్యాయులు సురేంద్ర గౌడ్, దేవప్రకాష్, హదయరజ్, నారాయణ, నీలాంబిక, హరినాథ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మోడీ హఠావో- దేశ్ కి బచావో




నందికొట్కూరు టౌన్, ఆగస్టు 09, (మనం న్యూస్): మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అప్రజాస్వామిక నిర్ణయాలను తీసుకుంటున్నందువల్ల దేశ వ్యాప్తంగా అన్ని రైతు సంఘాలు,కేంద్ర కార్మిక సంఘాలు మహా ధర్నా చేపట్టాయి అందులో భాగంగా నందికొట్కూర్ సిపిఐ( ఎమ్ ఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం నుండి ఐఎఫ్టియు, ఏఐకెఎమ్ఎస్ ఆటో వర్కర్స్ యూనియన్, మున్సిపల్, ఫ్రూట్ వర్కర్స్ యూనియన్లు ఆధ్వర్యంలో ర్యాలీగా పటేల్ సెంటర్ వరకు వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శికె.అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శివై. నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను హరిస్తూ, రాజకీయ ప్రయోజనాల కొరకు లౌకిక తత్వానికి భంగం కలిగిస్తూ సమాజంలో విద్వేషాన్ని పెంపొందించి విభజించేందుకు అనుసరిస్తున్న దుర్విధనల పట్ల నిరసనను వ్యక్తపరిచే సామాజిక ఉద్యమకారులను పౌర హక్కుల నాయకులను పత్రిక ఎడిటర్లను జర్నలిస్టులను ప్రతిపక్ష నాయకులను మేధావులను దళిత ఆదివాసి మైనార్టీ వర్గాల నాయకులతో సహా అనేక మందిని సెక్షన్ 124%% దేశద్రోహం కేసులు బనాయిస్తూ సంవత్సరాల పాటు బెయిల్ రాకుండా అత్యంత నిరంకుశంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉంది. భారత వ్యవసాయానికి- రైతన్నకి తీవ్రమైన హాని కలిగించే 3 నల్ల వ్యవసాయ చట్టాలను ఎలక్ట్రిసిటీ బిల్లు 2020ని రద్దు చేయాలని పంటలన్నింటికీ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా సమగ్ర పంట ఉత్పత్తి వ్యవసాయానికి 50% కలిపి చట్టబద్ధ ఎంఎస్పి నిర్ణయింపబడాలని, లక్షలాది కార్మికులు పలు దశాబ్దాల పాటు శాంతియుతంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను, ప్రయోజనాలను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ల కు వ్యతిరేకంగా పోరాడాలని కార్మికులకు, కర్షకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి యం. గోపాల్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె జునైద్ భాష ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఈ. వెంకటేశ్వర గౌడ్ ఏ.ఐ.కె. ఎమ్.ఎస్ నాయకులు పుల్లన్న, ఎల్ల నాయుడు, రమణయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే. గోవిందు, ఫ్రూట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. తిక్కయ్య, ఆటో కార్మికులు భాస్కర్ శివ,హుస్సేన్ పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య



కర్నూలు, ఆగస్టు 9, మనం న్యూస్ : బేతంచర్ల పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న సోమశేఖర్ 32 స,, కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడు మతుని భార్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ లింగమయ్య కేసు నమోదు చేసి తెలిసిన వివరాల మేరకు హనుమాన్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న చిన్న అయ్యన్న కుమారుడు సోమ శేఖర్ 32స,, లారీ డ్రైవర్ జీవనం సాగించేవారు మతుడికి తరచూ కడుపు నొప్పి వచ్చేదని బుధవారం ఉదయం కడుపునొప్పిగా ఉందని భార్య శైలజకు చెప్పగా బ్యాంక్కు వెళ్లి డబ్బులు తెస్తానని ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లగా కడుపునొప్పి అధికం కావడంతో ఇంటిలో ఫ్యాన్ కు, చీరతో ఉరి వేస్తు న్నాడు. అని భార్య ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ లింగమయ్య కేసు నమోదు చేశారు మతుడికి కుమార్తె ఉన్నారు

## ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి

● ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



మంత్రాలయం, ఆగస్టు 9, (మనం న్యూస్): నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలోనే తుంగభద్ర డ్యాం నుంచి దిగువన ఉన్న నదికి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని, ఆ నీటిని జీఆర్పీ ప్రాజెక్టు లకు మళ్లించి ప్రాజెక్టు లను నీటితో నింపాలని సూచించారు. నదికి నీరు రాక ముందే ఎక్కడైన మోటార్లు రిపేర్ ఉంటే చేయిం చాలని సమస్య తీవ్రంగా ఉంటే నివేదికలు ఏర్పాటు చేసి ఇస్తే సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పులికనుమ ప్రాజెక్టు నుంచి కోసిగి ప్రజలకు తాగునీరు అందించేందుకు, బోగోని చెరువు కు నీటిని సరఫరా చేసే విధంగా చేపట్టిన పైప్ లైన్ పనులు ఇప్పటికే చివరి దశలో ఉన్నాయని, తుంగభద్ర నది నీటితో పులికనుమ ప్రాజెక్టు ను నింపితే ప్రాజెక్టు పరిధిలో రైతులకు సాగు, తాగు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, ఐరన్ గల్ శ్రీనివాస్ రెడ్డి, జీఆర్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శైలేశ్వర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మురళి, కపానంద్, ఏఈలు హరి ప్రసాద్, ప్రేమ్, రంగస్వామి, ఈశ్వర్, రాజేష్ కుమార్ తదితరులు ఉన్నారు..

## విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు



ఆదోని ఆగస్టు 9 మనం న్యూస్ : మండలంలోని బల్లెకల్ గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తతో పెచ్చులూడి పోయిన స్తంభాల ప్లేస్ లో నూతన స్తంభాల నిర్మాణాన్ని బుధవారం కంటైనర్ సహాయంతో గ్రామ సర్పంచ్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ లోకేష్ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ గ్రామంలో గతం ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన విద్యుత్ స్తంభాలు కొన్ని పెచ్చులుడిపోగా భవి ష్యత్తులో విద్యుత్ సమస్యలు తలెత్తుతాయేమో అని గమనించే ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లగా ట్రాన్స్కో ఏఈ, కాంట్రాక్టర్ ఆనంద్ కు ఫోన్ చేసి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు చెప్పు కొచ్చారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసు కునేందుకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సంపూర్ణమైన సహకారం అందిస్తున్నారని ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## నయా షెడ్యూల్.. 9 మ్యాచ్లు రీ షెడ్యూల్!

### భారత్-పాక్ మ్యాచ్ ఎప్పుడంటే.?

న్యూఢిల్లీ: వన్డే ప్రపంచకప్ షెడ్యూల్‌కు సంబంధించిన హైడ్రామాకు తెరపడింది. మెగా టోర్నీ రీషెడ్యూల్‌ను ఐసీసీ బుధవారం ప్రకటించింది. మొత్తం 9 మ్యాచ్ల తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురు చూస్తున్న భారత్-పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్ను అక్టోబర్ 14కు రీషెడ్యూల్ చేశారు.దేవీ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఒక రోజు ముందుకు జరిపారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ అక్టోబర్ 15న జరగాల్సింది. కానీ గుజరాత్లో అదే రోజు దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. భద్రతా పరంగా సమస్యలు తలెత్తుతాయని ఆ రాష్ట్ర హోం శాఖ సూచనలతో బీసీసీఐ ఈ మ్యాచ్ను రీ షెడ్యూల్ చేసింది.

# అతనికి మళ్లీ నిరాశే..

### విండీస్‌తో నాలుగో టీ20 ఆడే భారత జట్టు ఇదే!

హైదరాబాద్: వెస్టిండీస్ గడ్డపై రెండు వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకున్న టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం కానుంది. సిరీస్లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో ఏడు వికెట్ల తేడాతో విజయాన్నందుకున్న టీమిండియా..మూడు రోజుల బ్రేక్ అనంతరం శనివారం జరిగే నాలుగో టీ20లో ఆతిథ్య విండీస్తో అమీతుమీ తేల్చుకోనుంది.ఈ మ్యాచ్లోనూ విజయం సాధించి ఐదు టీ20ల సిరీస్ను 2-2తో సమం చేసి ఆఖరి పోరును డిసైడర్గా మార్చాలని హార్దిక్ సేన భావిస్తోంది. మరోవైపు నాలుగో టీ20లో గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని విండీస్ పట్టుదలతో ఉంది. దాంతో నాలుగో టీ20 మ్యాచ్ కూడా రసవత్తరంగా సాగనుంది.మూడో టీ20లో కీలక మార్పు చేసిన టీమిండియా.. అదే కాంబినేషన్ను కొనసాగించనుంది. ఇషాన్ కిషన్‌పై వేటు వేసిన టీమ్ మేనేజ్‌మెంట్ యశస్వి జైస్వాల్‌కు అవకాశం కల్పించింది. కానీ అతను తీవ్రంగా నిరాశపరిచాడు. అయితే అతనికి మరో అవకాశం ఇవ్వనున్నారు. బౌలింగ్ కాంబినేషన్లోనూ పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు.ఆవేశ్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్లకు అవకాశం కల్పించాల నుకుంటే ముకేష్ కుమార్‌ను పక్కనపెట్టే అవకాశం ఉంది. సిరీస్ రేసులో నిలవాలంటే గెలవాల్సిన మ్యాచ్ కావడంతో టీమిండియా ప్రయోగాలు చేసే అవకాశం లేదు. తెలుగు తేజం తిలక్ వర్మ వరుసగా మూడో మ్యాచ్లోనూ సత్తా చాటడం... సూర్యకుమార్ యాదవ్ ఫామ్ అందుకోవడం జట్టుకు కలిసొచ్చే అంశం. ఓపెనింగ్ జోడీ సత్తా చాటితే టీమిండియాకు తిరుగుండదు. యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్ శుభారంభం అందిస్తే భారత్ భారీ స్కోర్ చేయనుంది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, చాహల్ మంచి ప్రదర్శన కనబర్చారు. అదే జోరు కొనసాగిస్తే టీమిండియాకు తిరుగుండదు.

వికెట్ కీపర్ సంజూ శాంసన్ కూడా సత్తా చాటితే భారత బ్యాటింగ్కు డోకా ఉండదు.

భారత తుది జట్టు(అంచనా): యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, సంజూ శాంసన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, ముఖేశ్ కుమార్.



# బలహీనమైన జట్టుతో ప్రపంచకప్ ఎలా గెలుస్తాం?:

## యువరాజ్ సింగ్



న్యూఢిల్లీ: బలహీనమైన జట్టుతో భారత్ ప్రపంచకప్ ఎలా గెలుస్తుందని టీమిండియా మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ ప్రశ్నించాడు. ఓ దేశ పౌరుడిగా భారత్ ప్రపంచకప్ గెలుస్తుందని చెప్పి దేశ భక్తిని చాటుకున్నంత మాత్రనా అది వాస్తవం కాదని తెలిపాడు. జట్టు నిండా సమస్యలున్నాయని, మిడిలార్డర్ చాలా బలహీనంగా ఉందని చెప్పాడు. ఆ బలహీనతలను అధిగమించే ప్రయత్నం కూడా జరగడం లేదని యువరాజ్ సింగ్ అసహనం వ్యక్తం చేశాడు. 2011 ప్రపంచకప్ విజయంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్, బౌలింగ్లో సత్తా చాటి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై మరోసారి ప్రపంచకప్ జరుగుతుండటంతో టీమిండియా మళ్లీ టైటిల్ అందుకుంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ సైతం ఈసారి టైటిల్ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశాడు. అయితే ప్రపంచకప్ గెలిచే సీన్ భారత్కు లేదని యువరాజ్ సింగ్ తెలిపాడు. తాజాగా ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీమిండియా బలహీనతలను తెలియజేశాడు. 'భారత పౌరుడిగా టీమిండియా ప్రపంచకప్ గెలుస్తుందని చెప్పి దేశభక్తిని చాటుకోవచ్చు. కానీ ప్రపంచకప్ గెలిచేందుకు కావాల్సిన అర్హతలు భారత జట్టుకు లేవు. జట్టులో ఎన్నో లోపాలు కనిపిస్తున్నాయి. కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ గాయపడటంతో మిడిలార్డర్ బలహీనంగా ఉంది. వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లు కనిపించడం లేదు. ఈ సమస్యను అధిగమించకపోతే టీమిండియాకు కష్టాలు తప్పవు. కీలక మ్యాచ్లో ప్రయోగాలు చేయవద్దని టీమ్మేనేజ్మెంట్ను కోరుతున్నా. ఓపెనర్గా ఆడటం వేరు.. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేయడం వేరు. మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లకు చాలా స్కిల్స్ ఉండాలి. ముఖ్యంగా ఒత్తిడిని అధిగమిస్తూ బ్యాటింగ్ చేయాలి. సరిగ్గా శ్రద్ధ పెడితే ఈ సమస్య తీరేది. కానీ టీమ్మేనేజ్మెంట్ ఆ సమస్యపై ఫోకస్ పెట్టడం లేదు. మిడిల్ ఆర్డర్లో ఎవరిని ఆడిస్తారో తెలియడం లేదు. సూర్య, సంజూ శాంసన్, తిలక్ వర్మ ఇలా ఎవరి విషయంలోనూ స్పష్టత లేదు. జట్టులో ఇంత పెద్ద సమస్య ఉన్నప్పుడు ప్రపంచకప్ జట్టుకు సిద్ధంగా ఉన్నామని ఎలా చెప్పగలం. ఓపెనర్లు త్వరగా ఔట్ అయితే మిడిలార్డర్లో భాగస్వామ్యం నిర్మించగల ప్లేయర్లు అవసరం. క్రీజులోకి రాగానే భారీ షాట్లు ఆడే ప్లేయర్లు ఒత్తిడిని తట్టుకోలేరు. ఒత్తిడిని అధిగమిస్తూ భాగస్వామ్యాలను నిర్మిస్తూ ఓపిగ్గా క్రీజులో కురుదుకుపోయి ఆడేందుకు ఎంతో టాలెంట్ ఉండాలి. అది చాలా కష్టమైన పని. అనుభవం ఉన్న ప్లేయర్లు మాత్రమే మిడిల్ ఆర్డర్లో ఆడగలరు. సరైన ప్లేయర్లతో పాటు మేనేజ్మెంట్ లేనప్పుడు ప్రపంచకప్ గెలుస్తామని ఎలా చెప్పగలం?'అని యువరాజ్ సింగ్ అన్నాడు.



## హ్యాపీ బర్త్ డే టు హన్సికా మోత్వానీ..

### ట్రెండింగ్‌లో స్టిల్స్

ఎంట్రీతోనే దేశముదురు సినిమాతో హీరోయిన్‌గా సిల్వర్ స్క్రీన్‌పై ఓ మెరుపు మెరిసింది ముంబై చిన్నది హన్సికా మోత్వానీ. చైల్డ్ ఆర్టిస్టా కెరీర్ మొదలు పెట్టిన హన్సికా మోత్వానీ హీరోయిన్‌గా మొదటి సినిమాకే బెస్ట్ ఫీ మేల్ డెబ్యూగా ఫిలిం ఫేర్ అవార్డు అందుకుంది. దశాబ్దమున్నర కాలానికిపైగా ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా కెరీర్‌ను కొనసాగిస్తూ.. సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న హన్సిక పుట్టినరోజు నిన్న. బర్త్ డే సందర్భంగా తమ అభిమాన నటికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఫాలోవర్లు, ఫ్యాన్స్. మరోవైపు కోస్టార్లు, ఇండస్ట్రీ ప్రముఖులు ఈ ముద్దుగుమ్మకు విషెస్ అందిస్తున్నారు. ప్రొఫెషనల్ కమిట్మెంట్స్‌తో బిజీగా ఉండే హన్సిక టైం దొరికితే హాలీడే ట్రిప్ ప్లాన్ వేస్తుంటుంది. బర్త్ డే వెకేషన్లో భాగంగా హన్సికా ప్రస్తుతం టర్కీలో చక్కర్లు కొడుతున్నట్టు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన స్టిల్స్ చెబుతున్నాయి. రీసెంట్‌గా యూరప్ ట్రిప్‌లో ఛిల్ అవుట్ అవుతున్న ఫొటోలతోపాటు పలు సందర్భాల్లో దిగిన ఫొటోలు కొన్ని నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. హన్సిక వివాహం ఆమె ప్రియుడు సోహైల్ కథూరియాతో గతేడాది డిసెంబర్ 4న గ్రాండ్గా జరిగిన విషయం తెలిసిందే. హన్సిక తెలుగులో 105 చిత్రాల్లో నటిస్తోంది. తమిళంలో నటిస్తోన్న నాలుగు సినిమాలు చిత్రీకరణ దశలో ఉన్నాయి.

మనం సినిమా
manamcinema




## ఉస్తాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు స్టార్ సెలబ్రిటీలు..

### ఈవెంట్ ఎక్కడంటే..?

రీసెంట్‌గా 'భాగ్ సాలే' సినిమాతో థియేటర్లలో సందడి చేశాడు మత్తు వదలరా ఫేం శ్రీసింహా. అయితే ఈ చిత్రం అంచనాలు అందుకోలేక పోయింది. శ్రీ సింహ టైటిల్ రోల్ పోషిస్తున్న కొత్త మూవీ ఉస్తాద్. మసూద, బలగం సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఈ మూవీలో హీరోయిన్గా నటిస్తోంది. జులైలో షూటింగ్ పూర్తి చేసుకున్నట్టు తెలియజేస్తూ.. అప్డేట్ కూడా ఇచ్చారు మేకర్స్.ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ ప్రోమోస్‌కు మంచి స్పందన వస్తోంది. ఉస్తాద్ ఆగస్టు 12న థియేటర్లలో గ్రాండ్గా విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు రెడీ అయ్యారు మేకర్స్. ఆడియో లాంఛ్ ఈవెంట్‌కు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా రాబోతున్నాడు. న్యాచురల్ స్టార్ నాని కూడా చీఫ్ గెస్ట్‌గా సందడి చేయబోతున్నాడు. ఇదే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. నేడు (ఆగస్టు 10)హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్లో ఈవెంట్ జరగనుంది. ఉస్తాద్ చిత్రంలో రజనీ కొర్రపాటి, రాకేశ్ రెడ్డి గడ్డం, హిమంక్ రెడ్డి దువ్వూరు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసు దేవ్ మీనన్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. అకీరా బీ సంగీతం అందిస్తుండగా.. శ్రీ సింహా ఈ సినిమాతోనే బ్రేక్ అందుకుంటాడేమో చూడాలంటున్నారు సినీ జనాలు. ఎయిర్‌ఫోర్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో సినిమా రాబోతున్నట్టు ఇప్పటివరకు రిలీజ్ చేసిన రషెస్ చెబుతున్నాయి.




## రొమాంటిక్ లవ్ ట్రాక్‌తో ఖుషి ట్రైలర్


టాలీవుడ్ మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న చిత్రం ఖుషి. నిన్ను కోరి, మజిలీ ఫేం శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ , సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. దీనమ్మా కశ్మీర్.. సేమ్ రోజా సినిమాలాగుంది.. అంటూ కశ్మీర్‌కు వచ్చిన విజయ్ దేవరకొండ అంటున్న సంభాషణలతో షురూ అయింది ట్రైలర్. అక్కడ లోకల్ అమ్మాయి బేగం (సామ్) ప్రేమలో పడటం.. ఆ తర్వాత తాను బేగం కాదు బ్రాహ్మిణ్ అంటూ సామ్ చెప్పడం, ఇద్దరి మధ్య ఎలాంటి ట్రాక్ నడిచిందనేది కొంచెం సస్పెన్స్‌లో పెడుతూ ఫన్, రొమాంటిక్ టచ్తో సాగుతున్న ట్రైలర్ మూవీ లవర్స్ను ఆకట్టుకుంటోంది.ఇప్పటికే ఖుషి ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. ఆరాధ్య సాంగ్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు ఇప్పటివరకు వచ్చిన పాటలు చెబుతున్నాయి. ఖుషి చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లో రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది.

## పవన్ ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ఇప్పుడు పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాలతో పాటుగా పవన్ నుంచి అయితే పలురీ రిలీజ్ చిత్రాలు కూడా ఫ్యాన్స్ని అలరించేందుకు వస్తున్నాయి. అయితే ఇప్పటికే జల్సా, ఖుషి చిత్రాలు వచ్చి భారీ రికార్డులు సెట్ చేయగా నెక్స్ట్ గుడుంబా శంకర్ రీ రిలీజ్ కూడా ఈ ఏడాది పవన్ బర్త్ డేకి అయితే ఫిక్స్ అయ్యింది. అయితే దీని తర్వాత మరో సాలిడ్ రీ రిలీజ్ అయితే లాక్ అయ్యింది.అదే పవర్ స్టార్ కెరీర్‌లో సెన్సేషనల్ కంబ్యాక్ చిత్రం అయిన టువంటి గబ్బర్ సింగ్. మరి లేటెస్ట్‌గా దీనిని నిర్మాత బండ్ల గణేష్ రివీల్ చేసేసారు. సెప్టెంబర్ 2న పవన్ బర్త్ డే కానుకగా అయితే గబ్బర్ సింగ్‌రీ రిలీజ్‌తో వస్తున్నట్టుగా తెలిపారు. దీనితో గుడుంబా శంకర్ తర్వాత వెంటనే గబ్బర్ సింగ్ ట్రీట్‌తో పవన్ ఫ్యాన్స్‌కి డబుల్ బ్లాస్ట్ దక్కుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రాన్ని దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా శృతి హాసన్ హీరోయిన్‌గా నటించింది.

# ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్.!

ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా చిత్రం దేవర చేస్తున్న సంగతి తెలిసిందే. మరి దీనిపై గ్లోబల్ లెవెల్ హైప్ రాగా ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో నడుస్తుంది. ఇక ఈ చిత్రంతో పాటుగా తారక్ పలు యాడ్స్ కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగాలుగా తారక్ ప్రిపేర్ చేసిన లేటెస్ట్ లుక్ అయితే ఇప్పుడు క్రేజీగా మారింది.ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ తారక్ ని సూపర్ స్టైలిష్ గా ప్రిపేర్ చేయగా ఓ మిర్రర్ పిక్ ని అయితే తాను తీసాడు. మరి ఇందులో మంచి స్మార్ట్‌గా కూల్ లుక్‌లో కనిపిస్తున్నాడు. అయితే ఇది ఓ యాడ్ కోసం రెడీ చేసిన లుక్ కాగా నిన్న అయితే తాను ఈ మేకోవర్ లోకి మారినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ పిక్ ఇప్పుడు ఫ్యాన్స్ కి ఓ రేంజ్ లో కిక్ ఇస్తుండగా మంచి వైరల్ గా కూడా మారింది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.